లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:313 సోమవారం 5-1-2026 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## 15 ఏళ్ల బాలుడి అవయవదానం..
# అభినందించిన సీఎం



**హైదరాబాద్ (లక్ష్యం న్యూస్)**
రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి అవయవాలను దానం చేసి, 5 గురికి ప్రాణం పోసిన కర్నూలు జిల్లాకు చెందిన కుటుంబాన్ని సీఎం చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా అభినందించారు. ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆదర్శనీయమని, సమాజానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన 15 ఏళ్ల బాలుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యాడు. ఈ విషాద సమయంలోనూ ఆ బాలుడి కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకొచ్చి అవయవదానానికి అంగీకరించారు. వారి నిర్ణయం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఐదుగురికి కొత్త జీవితం లభించింది. ఈ గొప్ప త్యాగం గురించి తెలుసుకున్న సీఎం చంద్రబాబు ఆ కుటుంబాన్ని ప్రశంసలతో ముంచెత్తారు.ఇదే సమయంలో, తిరుపతిలోని శ్రీ పద్మావతి హృదయాలయ వైద్యులను కూడా సీఎం అభినందించారు. గుండె జబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసినందుకు వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు

## సాయిబాబా చిత్రపటానికి
### పూలమాలవేసి నివాళులు అర్పించిన సిఎం ..





**హైదరాబాద్ (లక్ష్యం న్యూస్)**
మరణించిన తెలంగాణ టీడీపీ సీనియర్ నేత, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పిన్నమనేని సాయిబాబా ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం వెళ్లారు. విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు...విమానాశ్రయం నుంచి నేరుగా సాయిబాబా నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సాయిబాబాతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి
# ధన్యవాదాలు

**హైదరాబాద్ (లక్ష్యం న్యూస్)**
భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఏపి సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.ఏపి




అభివృద్ధికి ప్రధాని అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

### భోగాపురం ఎయిర్‌పోర్టుకు మొదటి విమానం
# మంత్రి లోకేశ్ స్పందన

**హైదరాబాద్ (లక్ష్యం న్యూస్)**
ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం నాడు మొదటిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు. విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు , నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు.ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు

## మెరుగైన విద్య అందితేనే
# మంచి భవిష్యత్తు ఉంటుంది



**అమరావతి (లక్ష్యం న్యూస్)**
మెరుగైన విద్య అందితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని మంత్రి నారాయణ అన్నారు. బలిజసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాపు భవన్ లో బలిజ విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు కార్యక్రమం జరిగింది. దీనికి మంత్రి నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి కాపు సంఘ నేతలు ఘనస్వాగతం పలికారు.మంత్రి నారాయణ చేసిన అభివృద్ధికి సంబంధించిన ఆడియో వీడియోలను కాపు నేతలు ప్రదర్శించారు. మంత్రి నారాయణ, తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పదో తరగతి ,ఇంటర్ మీడియట్ లో ప్రతిభ కనబరిచిన బలిజ విద్యార్థులకు వారిద్దరూ పురస్కారాలు, నగదు బహుమతి అందజేశారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏడేళ్ల నుంచి ప్రతిభాపురస్కారాలు అందిస్తున్న బలిజ సేవా సమితికి అభినందనలు తెలిపారు. సేవాకార్యక్రమాల్లో తులసి సీడ్స్ యాజమాన్యం సేవలు అభినందనీయం అన్నారు.
సరైన విద్య అందితే ప్రతీ ఒక్కరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు చదువే ఈ స్థాయిని ఇచ్చిందని మంత్రి వెల్లడించారు.చదువుకోవటం వల్లే తనపై తనకు నమ్మకం కలిగిందన్నారు. ఈ స్థాయికి రావడానికి, విద్యాసంస్థలు నెలకొల్పడానికి దోహద పడిందన్నారు. తనను ఎమ్మెల్యేగా నన్ను 72 వేల పై చిలుకు మెజారిటీతో గెలిపించిన ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు..అభివృద్ధి ,సంక్షమం తో ప్రజల ఋణం తీర్చుకుంటానన్నారు. పేదపిల్లలకు విద్యని ఆస్తిగా ఇవ్వాలన్నదే తన సంకల్పం అన్నారు.. ఇప్పటికే వీఆర్సినీ అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించామన్నారు. 200 కోట్లతో మరో 14 స్కూల్స్ ని విఆర్సీకి మించి సిద్దం చేస్తున్నామన్నారు. వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్లతో మరో ఇంటర్ నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామనీ వివరించారు. కాపు భవన్ నిర్మాణం బలిజలు ఎప్పటి నుంచో ఉన్న కల అని.. 2014 లో రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో కాపు భవన్ ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. తన సొంతుగా కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించానని మంత్రి స్పష్టం చేశారు. అదనపు అంతస్తుకు తాజాగా మరో కోటి రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు.బలిజలు అభ్యున్నతికి నా సొంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం తులసి రామచంద్ర ప్రభు మాట్లాడారు బలిజ సేవాసమితి మంచి కార్యక్రమం చేపట్టిందన్నారు. విద్యార్థుల్లో అణుబాంబు కంటే ఎక్కువ శక్తి సామర్థ్యాలు ఉంటాయన్నారు.క్రమశిక్షణతో సరైన ఆలోచనతో ముందుకెళితే అనుకున్నది సాధిస్తారాని వ్యాఖ్యానించారు.అందుకు మంత్రి నారాయణ నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నేతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ జగన్ ట్వీట్

విశాఖపట్నం ,(లక్ష్యం న్యూస్)
విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో మొదటి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత,మాజి సిఎం జగన్ స్పందించారు. ఇది ఏపి అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, cమా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాల్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణంc అని వివరించారు.ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాయలసీమకు
## చంద్రబాబు మరణశాసనం




### 108 అంబులెన్సులపై వైసీపీ ది
# తప్పుడు ప్రచారమని ప్రభుత్వం వెల్లడి



**అమరావతి (లక్ష్యం న్యూస్)**
రాష్ట్రంలో 108 అంబులెన్సుల సేవలకు సంబంధించి ప్రతిపక్ష వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా చేస్తున్న ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం ఖండించింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ఘటనను ఉదాహరణగా చూపిస్తూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆధారాలతో సహా వాస్తవాలను ప్రజల ముందు ఉంచింది.ఈ ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రణస్థలం ఘటనలో ఉదయం 08:05 గంటలకు కాల్ వస్తే.. 08:07 నిమిషాలకు అంబులెన్సుకు విషయం తెలియచేశారని... వెంటనే బయలుదేరిన అంబులెన్స్ ఘటనా స్థలానికి 08:14 చేరుకుందని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 23 నిమిషాల్లోపు చేరుకోవాల్సి ఉండగా, అంతకంటే చాలా వేగంగా అంబులెన్స్ స్పందించిందని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే, అంబులెన్స్ ఆలస్యమైందని వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా అభూత కల్పనలతో దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలోనే 108 వ్యవస్థ నిర్వీర్యం అయిందని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే సుమారు 300 అంబులెన్సులు రోడ్లపైన, ఆసుపత్రుల్లో శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. తమకు చెందిన అరబిందో కంపెనీకి ఏడేళ్ల పాటు 104, 108 టెండర్లను కట్టబెట్టి, అసలైన తయారీ సంస్థతో నిర్వహణ ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.మరోవైపు, కూటమి ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో వాస్తవాలను ప్రజల ముందుంచారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, రిమ్స్ ఆసుపఅబశ్రీశ్రీత్రి ప్రాంగణంలో గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన అంబులెన్సులను మీడియాకు చూపించారు. కొత్త ప్రభుత్వం కడపకు 6 కొత్త అంబులెన్సులను కేటాయించిందని తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ కూడా జిల్లా ఆసుఎత్రిలో కొత్తగా వచ్చిన 6 అత్యాధునిక అంబులెన్సులను చూపిస్తూ, వైసీపీకి విమర్శించేందుకు ఏ అంశం లేక తప్పుడు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. మొత్తం మీద, వైసీపీ ఆరోపణలను కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఆధారాలతో తిప్పికొడుతున్నారు

### బొమ్మనహాల్ ఎంపీపీ ఎన్నికలను
# సజావుగా నిర్వహించాలి

**అనంతపురం (లక్ష్యం న్యూస్)**
రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలంలో ఈ నెల 5న జరగనున్న ఎంపీపీ ఎన్నికను సజావుగా నిర్వహించాలని కోరుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆదివారం ఇన్‌చార్జ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావును కలిశారు. వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, పార్టీ సమన్వయకర్తలు మెట్టు గోవిందరెడ్డి, తలారి రంగయ్య, వై. విశ్వేశ్వరరెడ్డి, మాజీ ఎంపీ మాధవ్‌తో పాటు ఇతర వైయస్ఆర్‌సీపీ నాయకులు ఈ సందర్భంగా




## రాష్ట్రానికి, రాయలసీమకు
# చంద్రబాబు వెన్నుపోటు

**తాడేపల్లి (లక్ష్యం న్యూస్)**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చంద్రబాబు చేతులు కలిపి రాష్ట్రానికి, రాయలసీమకు మరణశాసనం రాశారు. తన స్వార్థంకోసం, లాలూచీపడి రాయలసీమ ప్రాంతానికి వెన్నుపోటు పొడిచారు. తన చేతులతో కరువునేలకు మరణ శాసననం రాశారు. తెలంగాణ సీఎం రేవంత్‌తో రహస్య ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్‌ను ఆపేశారు. ఈ విషయాన్ని రేవంత్‌రెడ్డే ఆ రాష్ట్ర అసెంబ్లీలో స్వయంగా వెల్లడించారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తన సొంత రాష్ట్రాన్ని ఈ రకంగా తాకట్టు పెట్టడం, రాష్ట్ర ప్రయోజాలను ఈ రకంగా తన స్వార్థంకోసం అమ్ముకోవడం బహుశా దేశ చరిత్రలో ఎక్కడాచూసి ఉండం. చంద్రబాబు వల్లే ఆరోజు రాష్ట్రానికి ఆల్మట్టి రూపంలో ఒక శాపం వచ్చింది, కేంద్రం కట్టాల్సిన పోలవరం ప్రాజెక్ట్ కమీషన్లకోసం ప్రత్యేక హెూదాను తాకట్టుపెట్టి తన చేతిలోకి తీసుకున్నాడు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా ఇలా రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తూనే ఉన్నాడు.
శ్రీశైలం నుంచి రాయలసీమకు, నెల్లూరుజిల్లాలకు నీళ్లు రావాలంటే ప్రాజెక్టు నీటిమట్టం 875 అడుగులు ఉంటేనేకాని పోతిరెడ్డిపాడు నుంచి సామర్థ్యం మేరకు పూర్తిస్థాయిలో నీళ్లు రావు. 840 అడుగులు ఉంటేనే హంద్రీనీవాకు నీళ్లు రావు. ఈ నేపథ్యంలో శ్రీశైలం నుంచి 800 అడుగులనుంచే నీళ్లు ఎత్తిపోసేందుకు తెలంగాణ రాష్ట్రం పలు ప్రాజెక్టులు చేపట్టింది. అప్పటి




ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాజెక్టులనుంచి పెద్ద ఎత్తున నీటిని తీసుకెళ్లడానికి వేగంగా అడుగులు ముందుకేశారు. మరోవైపు శ్రీశైలం డ్యాం నిండకుండానే విద్యుత్ ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం ఖాళీ చేస్తోంది. దీనివల్ల రాయలసీమ ప్రాంతానికి తాగునీటికి, సాగునీటికి తీవ్ర కొరతను దృష్టిలో ఉంచుకుని వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను, రాయలసీమ ప్రయోజనాలను కాపాడేందుకు వ్యూహాత్మకంగా, విప్లవాత్మకంగా నిర్ణయం తీసుకుని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మొదలుపెట్టారు.

# రాయలసీమకు

## చంద్రబాబు మరణశాసనం

(మొదటిపేజీ తరువాయి )

హైదరాబాద్: **(లక్ష్యం న్యూస్)** రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడం ద్వారా... సీఎం చంద్రబాబు రాయలసీమకు మరణశాసనం రాస్తున్నారని వైయస్ఆర్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి మాటలతో చంద్రబాబు ద్రోహం బయటపడిందని ఆయన తేల్చి చెప్పారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... కేవలం స్వప్రయోజనాల కోసమే రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ కి చంద్రబాబు మంగళం పాడారని మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనమని తేల్చిచెప్పారు. చంద్రబాబు తప్పుకి నిష్కృతి లేదని ధ్వజమెత్తారు. కేవలం స్వప్రయోజనాల కోసమే పర్యావరణ అనుమతులు లేవన్న సాకుతో చంద్రబాబే రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ నిలిపివేశాడని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ ఏపీకి నీటిగండమేనన్న శ్రీకాంత్ రెడ్డి, ఏపీ ప్రజల ప్రయోజనాలను కాపాడ్డంలో విఫలమయ్యారని తేల్చి చెప్పారు. తక్షణమే రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఆయన... రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...ఖీ రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి రాయలసీమ ప్రాంత అభివృద్ధిపై చంద్రబాబు మొదటి నుంచీ వ్యతిరేకత కనబరుస్తున్నాడు. ఈ ప్రాంతానికి కేటాయించిన ఎయిమ్స్, లా యూనివర్సిటీ, హైకోర్టులను అమరావతికి తరలించుకుపోయాడు. రాయలసీమ ప్రయోజనాల కోసం ఈ ప్రాంత నాయకులు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలి. వైయస్ జగన్ ఏపీ ప్రయోజనాల కోసం తాపత్రయపడి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. కానీ చంద్రబాబు సీఎం అయ్యాక ఆయనతో మాట్లాడి ప్రాజెక్టును నిలుపుదల చేయించినట్టు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఆ రాష్ట్ర అసెంబ్లీలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడటమే కాకుండా తన మాటలపై నిజనిర్ధారణకు అన్ని పార్టీల నుంచి నాయకులను పంపిస్తానని కూడా సవాల్ చేశాడు. చంద్రబాబు కారణంగానే రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు ఆగిపోయిందని తేటతెల్లం అయ్యింది. చంద్రబాబు చేసిన పాపానికి రాయలసీమ ప్రాంతంతోపాటు ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లా ప్రజలు సైతం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రాయలసీమ ఎత్తిపోతలకు చంద్రబాబే మరణశాసనం రాశాడని స్పష్టంగా తేలిపోయింది కాబట్టి, రాయలసీమ ప్రాంత ప్రయోజనాల కోసం ఈ ప్రాంతానికి చెందిన నాయకులు తక్షణం తమ పదవులకు రాజీనామా చేయాలి. పదవులు ముఖ్యంకాదు, రాష్ట్ర ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేయాలి. ఇప్పటికైనా చేసిన తప్పుకి బాధ్యత వహించి రాయలసీమ ప్రాజెక్టును చంద్రబాబు తక్షణం పూర్తి చేసేవరకు వదిలే ప్రసక్తే లేదు. ఖీ చంద్రబాబు ఎప్పుడు సీఎంగా ఉన్నా.. చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ పైనున్న రాష్ట్రాలు సాగునీటి ప్రాజెక్టులు కట్టుకుంటూనే ఉన్నాయి. గతంలో కర్నాటక రాష్ట్రం ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే చంద్రబాబు మౌనం వహించాడు. ఇప్పుడు మళ్లీ ఎత్తు పెంచుతున్నా పట్టించుకోవడం లేదు. నీటి కేటాయింపుల కోసం బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు ఏపీ తరపున వాదనలు వినిపించడంలోనూ చంద్రబాబు ఫెయిలయ్యాడు. అడుగడుగునా తన సొంత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టు పెడుతూనే ఉన్నాడు. ఇలాంటి చంద్రబాబును గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలు పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రా తెలంగాణ రెండు ప్రాంతాలకు మంచి జరగాలని వైయస్ఆర్‌సీపీప్రభుత్వం ఆలోచించింది. తెలంగాణ నాయకులు కూడా రాయలసీమ ప్రాంత ప్రజల గురించి ఆలోచించాలి. పాలమూరు- రంగారెడ్డి చేసుకుంటూ ఏపీలో రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టుకు మద్ధతివ్వాలి. కమీషన్ల కోసం కక్కుర్తి పడి పోలవరం ప్రాజెక్టును నాశనం చేస్తే, వైయస్ జగన్ గారు సీఎం అయ్యాకనే కేంద్రంతో మాట్లాడి మళ్లీ గాడినపెట్టారు. నిధులకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. రాయలసీమ ప్రాజెక్టును వ్యూహాత్మకంగా పక్కనపెట్టి బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చిన చంద్రబాబు, కొన్ని రోజులు హడావుడి చేసి దాన్ని కూడా అటకెక్కించాడు. ఖీ నీటి హక్కులను కాపాడుకోవడానికే రాయలసీమ లిఫ్ట్ స్కీం ..శ్రీశైలం జలాశయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల ఉమ్మడి ప్రాజెక్టు. సీమ ప్రాజెక్టులకు సాగునీరివ్వడం కోసం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 841 అడుగుల ఎత్తులో అమర్చారు. శ్రీశైలంలో 880 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో నీరు నిల్వ ఉన్నప్పుడే.. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ప్రస్తుత డిజైన్ మేరకు 44 వేల క్యూసెక్కులు తరలించే అవకాశం ఉంటుంది. 854 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 7 వేలు, 841 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 2 వేల క్యూసెక్కులు మాత్రమే తరలించే అవకాశం ఉంటుంది. శ్రీశైలంలో 841 అడుగుల కంటే దిగువన నీటి మట్టం ఉంటే చుక్క నీటిని కూడా తీసుకోలేం. కానీ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అనుమతి తీసుకోకుండా 2015లో కల్వకుర్తి ఎత్తిపోతల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు శ్రీశైలం నుంచి రోజుకు 2 టీఎంసీలు తరలించేలా పాలమూరురంగారెడ్డి, డిండి ఎత్తిపోతలను చేపట్టినా నాటి చంద్రబాబు సర్కార్ అడ్డుకోలేదు. ఇలా తెలంగాణ సర్కార్ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తుండటం వల్ల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కింద ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఉన్నా సరే వాడుకోలేని దుస్థితి నెలకొంది. వర్షాభావ పరిస్థితుల్లో రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో సాగు నీటి మాట దేవుడెరుగు.. గుక్కెడు తాగు నీటికి సైతం తల్లడిల్లాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంటోంది. ఖీ రోజూ 3 టీఎంసీలు తరలించేలా..ఇలాంటి దుర్భర పరిస్థితుల నుంచి రాయలసీమను కాపాడుకునేందకు రోజుకు 3 టీఎంసీలు తరలించేలా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నాటి సీఎం వైయస్ జగన్ గారు ప్రారంభించారు. ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ అనుమతులు కూడా తీసుకొచ్చారు. కానీ పర్యావరణ అనుమతులు లేవనే కారణం చూపెట్టి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలను పక్కన పెట్టేసింది. చంద్రబాబు తన కేసులకు భయపడి పూర్తికావొచ్చిన దశలో ఉన్న ప్రాజెక్టును నిర్ధాక్షిణ్యంగా పక్కనపెట్టి రాయలసీమకి మరణశాసనం రాశాడని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటల ద్వారా ప్రజలకు అర్థమైపోయింది. చంద్రబాబు చేసిన ఈ పాపానికి ఏకంగా రాజకీయాల నుంచి వైదొలిగినా చేసిన పాపం పోదు. రాయలసీమ మీద చంద్రబాబు ఎప్పుడూ ద్వేషపూరితంగానే వ్యవహరిస్తున్నాడు. వైయస్ఆర్‌సీపీ తీసుకొచ్చిన లా యూనివర్సిటీని, హైకోర్టును అమరావతికి తరలించాడు. కేంద్రం అనంతపురంకి ఎయిమ్స్ ఆస్పత్రిని కేటాయిస్తే మంగళగిరికి తరలించుకపోయాడు. తెలంగాణలో పాలమూరు జిల్లా కరువును పారదోలడానికి అక్కడి పాలకులు ప్రయత్నిస్తుంటే చంద్రబాబు మాత్రం రాయలసీమలో పుట్టి ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నాడని శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. వైయస్ జగన్, రేవంత్‌రెడ్డిల మాదిరిగా తాము ప్రాతినిథ్యం వహించే ప్రాంతానికి మేలు చేయాలని ఆలోచించకుండా, చంద్రబాబు నిర్ధాక్షిణ్యంగా రాయలసీమను చంపేస్తున్నాడని ఆక్షేపించారు. ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర హక్కుల విషయంలో రాజీ పడడం ద్వారా... ఏకంగా రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రకు తెరలేపడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బొమ్మనహాల్ ఎంపీపీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి )

ఎస్పీకి వినతిపత్రం అందజేశారు.బొమ్మనహాల్ మండలంలో ఎంపీపీ స్థానానికి సంబంధించి వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి బీ-ఫారం, ఇతర పత్రాలు సమర్పించేందుకు శనివారం ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లిన పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సహా వైయస్ఆర్‌సీపీ నేతలపై టీడీపీ నాయకులు భౌతిక దాడికి పాల్పడ్డారని వారు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ, సీఐలు అక్కడే ఉన్నప్పటికీ దాడిని అడ్డుకోలేదని, అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు దిగారని వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఎన్నిక జరిగినా అప్రజాస్వామిక పద్ధతిలోనే సాగుతోందని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఎంపీపీ ఎన్నిక ఉన్న నేపథ్యంలో మా పార్టీ నేతలు బీ-ఫారం ఇవ్వడానికి వెళ్తే టీడీపీ గూండాలు దాడులకు దిగడం దారుణమన్నారు. ఈ నెల 5న జరగనున్న ఎన్నికను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తాము కోరుతున్నామని తెలిపారు.శనివారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని వైయస్ఆర్‌సీపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులను కలవాలని స్థానిక పోలీసులే సూచించాల్సిన దయనీయ పరిస్థితి నెలకొందన్నారు.ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఎంపీటీసీలను కూడా అధికార పార్టీ నేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి, కదిరి నియోజకవర్గాల్లో ఎంపీపీ ఎన్నికల్లో, అలాగే కళ్యాణదుర్గం మునిసిపాలిటీల్లో కూడా అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని గుర్తు చేశారు.కేవలం నాలుగు నుంచి ఐదు నెలల కాలపరిమితి ఉన్న స్థానాల కోసమే అధికార పార్టీ ఇంత దిగజారడం సిగ్గుచేటని విమర్శించారు. ఎమ్మెల్యేలు ఎక్కడికక్కడ అవినీతి, దౌర్జన్యాలు, అక్రమాలకు పాల్పడుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించడం లేదని ఆరోపించారు.ఈ నేపథ్యంలో సోమవారం జరగనున్న బొమ్మనహాల్ ఎంపీపీ ఎన్నికను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని వైయస్ఆర్‌సీపీ నేతలు ఇన్‌చార్జ్ అడిషనల్ ఎస్పీని కోరారు.

# 39 దేశాల నుంచి అమెరికాకు ఎవరూ వెళ్లలేరు

న్యూఢిల్లీ, జనవరి 2 **(లక్ష్యం న్యూస్)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2026 జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చేలా మొత్తం 39 దేశాలపై×× ప్రయాణ నిషేధాన్ని విధిస్తూ కొత్త ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడటం , ఉగ్రవాద ముప్పులను అడ్డుకోవడమే లక్ష్యంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రయాణ ఆంక్షల జాబితాను భారీగా పెంచారు. 2025 జూన్‌లో 19 దేశాలపై ఉన్న ఆంక్షలను ఇప్పుడు 39కి విస్తరించారు. అక్రమ వలసలను అరికట్టడం, వీసా నిబంధనల ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. జనవరి 1, 2026 ఉదయం 12:01 గంటల నుండి ఈ నిబంధనలు అమల్లోకి వచ్చాయి.ఈ ఉత్తర్వులను ప్రభుత్వం రెండు భాగాలుగా విభజించింది. 19 దేశాలపై పూర్తి నిషేధం ఉండగా, మరో 20 దేశాలపై పాక్షిక నిషేధం అమలు చేస్తున్నారు. పూర్తి నిషేధం ఉన్న దేశాల పౌరులు ఎటువంటి వీసాలపై అమెరికాలో అడుగుపెట్టలేరు. పాక్షిక నిషేధం ఉన్న దేశాల పౌరులకు ఇమ్మిగ్రెంట్ వీసాలు, పర్యాటక (ః-1/ః-2), విద్యార్థి (ఈ, ఓ, ఏ) వీసాల జారీని నిలిపివేశారు.

## రాష్ట్రానికి, రాయలసీమకు

# చంద్రబాబు వెన్నుపోటు

(మొదటిపేజీ తరువాయి ) శ్రీశైలంలో 800 అడుగుల నుంచే రోజుకు 3 టీఎంసీల నీటిని తీసుకునేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను జోరుగా ముందుకు తీసుకెళ్లారు. జగన్మోహన్‌రెడ్డిగారి పేరువస్తుందని గత ప్రభుత్వంలో చంద్రబాబుగారు తన టీడీపీ కార్యకర్తల ద్వారా కేసులు వేయించి అడ్డుకునే ప్రయత్నంచేశారు. అయినా సరే రాయలసీమ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును ముందుకు కొనసాగింది. ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రాజెక్టు పూర్తిగా పడకేసింది. చంద్రబాబు నాయుడుగారు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో పూర్తిగా చేతులు కలిపి, రహస్య ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి, రాయలసీమకు తీరని అన్యయాయంచేశారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండికూడా తన చేతుల ద్వారా స్వయంగా అడ్డుకున్నారు. తెలంగాణ శాసనసభలో ఇవాళ దీనికి సంబంధించి ఆరాష్ట్ర ముఖ్యమంత్రి వెల్లడించిన విషయాలు దీన్ని నిర్ధారిస్తున్నాయి. రాష్ట్రానికి, రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండిస్తున్నాం. ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరు.

# గత రెండేళ్లు కూటమి ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్


విశాఖ: **(లక్ష్యం న్యూస్)**




గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం పరిపాలనలో పూర్తిగా విఫలమైందని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, పేదలు, మహిళలు, యువత సహా ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేని పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా హామీలను మరిచి పాలన సాగించడం దారుణమని ఆక్షేపించారు. కనీసం ఈ ఏడాదైనా ప్రజల పక్షాన ఆలోచిస్తూ, కూటమి నేతలకు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని తాను కోరుకుంటున్నానని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం విశాఖపట్నంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి శ్రీ గుడివాడ అమర్నాథ్, పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు శ్రీ కేకే రాజుతో కలిసి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు.ప్రెస్‌మీట్‌లో బొత్స సత్యనారాయణ ఏమన్నారంటే..ఈ ఏడాదైనా చంద్రబాబు ప్రభుత్వానికి భగవంతుడు మంచి బుద్ధి ప్రసాదించాలికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సంవత్సరం అయినా ప్రజలకు మళ్లీ అలాంటి కష్టాలు రాకూడదని, ఈ ప్రభుత్వానికి భగవంతుడు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాను. ముఖ్యంగా రైతులు ఎరువుల కొరతతో నానా అవస్థలు పడుతున్నారు. యూరియా కోసం రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడుతున్నా దొరకని పరిస్థితి నెలకొంది. రూ.260 ధర ఉన్న యూరియాను రూ.500లకు బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి. ఒడిశా నుంచి అక్రమంగా యూరియా తెచ్చుకుని శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో రైతులు అవసరాలు తీర్చుకుంటున్నారు.ప్రభుత్వమే రైతులను నష్టాల్లోకి నెట్టుతోందిపంటల బీమా విషయంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించింది, కానీ ప్రస్తుతం రైతే కట్టుకోవాలని ప్రభుత్వం చెప్పడం దారుణం. రైతులు ప్రీమియం చెల్లించినా.. ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడంతో నష్టపరిహారం అందడం లేదు. ప్రభుత్వ వాటా చెల్లించకపోవడంతో బీమా కంపెనీలు రైతుల నుంచి ప్రీమియం తీసుకోవడానికే నిరాకరిస్తున్నాయి. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రైతులను నష్టపరిచే పరిస్థితి ఏర్పడింది.గత రెండేళ్లుగా వితంతు పింఛన్లు ఏవీ? సంక్రాంతి పండగ సమీపిస్తున్నా, భర్తలను కోల్పోయిన పేద మహిళలకు పండగలే లేని పరిస్థితి నెలకొంది. వైయస్ జగన్ ప్రభుత్వంలో ప్రతి ఏడాది రెండు విడతలుగా వితంతు పింఛన్లు మంజూరు చేశాం. గతంలో మంజూరైన పింఛన్లు కొనసాగించడం తప్ప, కొత్తగా ఒక్క వితంతు పింఛన్ కూడా ఇవ్వలేదు. వితంతువుల పట్ల కనీస మానవత్వం లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. టీవీ డిబెట్లలో వితంతు పింఛన్లు, రైతుల సమస్యలపై చర్చించాలి.మార్క్‌ఫెడ్ ద్వారా ఎందుకు కొనుగోలు చేయడం లేదుఉత్తరాంధ్ర ప్రాంతంలో చెరుకు ఫ్యాక్టరీలు క్రమంగా మూతపడుతున్నాయి. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మార్కెట్ ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోళ్లు జరిగాయి. గతేడాది మార్కెట్ ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ఎందుకు చేయడం లేదు. చెరుకు రైతులను ఆదుకునే దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టాలి, లేదంటే రైతుల తరపున ఉద్యమం చేయాల్సి వస్తుంది.సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి?బడికి వెళ్లే పిల్లలకు అమ్మ ఒడి ఇస్తామని చెప్పి, కొంతమందికి మాత్రమే రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు ఇచ్చారు. ప్రతి మండలంలో 300 మంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులు ఇవ్వలేదు. దాదాపు మూడు లక్షల మంది పిల్లలకు ఈ ప్రభుత్వం డబ్బులు ఇవ్వని పరిస్థితి. పీ4 పేరుతో పెద్ద పెద్ద ఉపన్యాసాలు చేసిన చంద్రబాబు ప్రభుత్వం, ఇప్పటివరకు దత్తత తీసుకున్నవారికి ఏం ఇచ్చిందో చెప్పాలి. పింఛన్లు, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఎక్కడ అమలయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలి.ఆ మూడు పార్టీలు ఎందుకు ఖండించడం లేదురామతీర్థం ఘటన సమయంలో పెద్ద ఎత్తున హడావిడి చేసిన కూటమి పార్టీలు, ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం ఘటనపై ఎందుకు స్పందించడం లేదు. అధికారం కోసం నిందలు వేయడం, ఘటనలను దాచిపెట్టడం సరికాదు. హిందూ ధర్మం, సనాతన ధర్మం పేరిట మాట్లాడే పార్టీలు ఇలాంటి ఘటనలను ఖండించకపోవడం సిగ్గుచేటు. డీజీపీ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి, వాహనాలు లేవని నిందితులను నడిపించామని చెప్పడం ఎంతవరకు సమంజసం. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. చంద్రబాబు ప్రభుత్వంలో, వైయస్ జగన్ ప్రభుత్వంలో జరిగిన నేరాలపై టేబుల్ వేసి పోల్చండి. వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదురాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపేశానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఈ వ్యాఖ్యలపై ఏపీ ప్రభుత్వం స్పందించకపోవడం, రేవంత్‌రెడ్డి మాటలు నిజమే అన్నట్లుగా ఉంది.జీఎంఆర్‌కు అభినందనలుభోగాపురం ఎయిర్‌పోర్టుకు వైయస్ జగన్ ప్రభుత్వం పునాది వేసింది. భూసేకరణ, అనుమతులు, టెండర్లు అన్నీ మా ప్రభుత్వమే పూర్తి చేసింది. జీఎంఆర్ సంస్థ ఇచ్చిన మాట ప్రకారం ట్రయల్ రన్ జరగడం సంతోషకరం, జూన్‌లో పూర్తి స్థాయిలో ఎయిర్‌పోర్టు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్న జీఎంఆర్‌కు వైయస్ఆర్‌సీపీ తరపున అభినందనలు. అయితే ఎయిర్‌పోర్టుకు అవసరమైన కనెక్టివిటీ, విస్తృత రహదారులు, ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలి. అలాగే విజయవాడ ఎయిర్‌పోర్టు అభివృద్ధిని కూడా నిర్లక్ష్యం చేయవద్దు. ముఖ్యమంత్రి హోదాలో విదేశాలకు వెళ్తున్నారంటే ప్రజలకు జవాబు చెప్పాలి కదా? ఏ ఊరు వెళ్తున్నారో చెప్పకుండా ఇలా విదేశాలు వెళ్లిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరు. రాష్ట్రం ఎటుపోతుందో ప్రజలు ఆలోచన చేయాలి. ప్రజలను మోసం చేస్తూ, సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వానికి భగవంతుడు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నానని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

# స్వప్రయోజనాల కోసం తెలంగాణా సీఎంతో కుమ్మక్కైన చంద్రబాబు

కర్నూలు: **(లక్ష్యం న్యూస్)**



కేవలం తన స్వప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు తెలంగాణా సీఎంతో కుమ్మక్కై.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను నిలిపివేశారని కర్నూలు వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా రేవంత్ రెడ్డి...చంద్రబాబు ద్రోహాన్ని బయటపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులు నిలిపివేయడం ద్వారా...చంద్రబాబు రాయలసీమ ప్రజల భవిష్యత్తున తాకట్టు పెట్టడంతో పాటు, భావితరాలకు తీరని ద్రోహం చేశారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలో కీలకంగా ఉన్నా కూడా చంద్రబాబు రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక గ్రాంట్స్ గురించి ఊసెత్తడం లేదన్న ఆయన... రాయలసీమ మంత్రులుకూ ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలు పట్టవా అని నిలదీశారు. జరుగుతున్న అన్యాయంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. తక్షణమే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలన్న ఆయన.. లేనిపక్షంలో ప్రజల తరపున వైయస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... ఖీ చంద్రబాబు, రేవంత్ కుమ్మక్కు రాజకీయాలు బట్టబయలుతెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దుర్మార్గం, ఆయన చంద్రబాబు శిష్యుడు, రేవంత్ రెడ్డి చంద్రబాబుతో మాట్లాడుకుని రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే ఆపాను అని ధైర్యంగా చెప్పారు, ఇది చంద్రబాబు రేవంత్ ల మధ్య ఉన్న అక్రమ సంబంధం బట్టబయలు చేసింది, నాడు జగన్ గారు రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు మొదలుపెట్టగానే చంద్రబాబు కొంతమంది టీడీపీ అనామకులతో కేసులు వేయించి ఆపాలని ప్రయత్నించాడు, కానీ జగన్ గారు పనులు జాప్యం జరగకూడదని మొదలుపెట్టారు. చంద్రబాబు ఓటుకు నోటు కేసుకు భయపడి అప్పటి సీఎం కేసీఆర్ తనను ఇబ్బంది పెడతాడనే భయంతో తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టల విషయంలో ఏం చేస్తున్నా నోరుమెదపలేదు. రాయలసీమ హక్కులను చంద్రబాబు కాలరాశారు, రాయలసీమ తాగునీటి అవసరాలను ఆయన తెలంగాణకు ఫణంగా పెట్టాడు. శ్రీశైలం రిజర్వాయర్‌ను తెలంగాణ ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లుగా ఖాళీ చేస్తున్నారని జగన్ గారు సీఎం అయిన తర్వాత రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి శరవేగంగా పూర్తిచేసే ప్రయత్నం చేశారు. (వైయస్ జగన్ హయాంలో పనులు జరుగుతున్న ఫోటోలు, వీడియోలు మీడియాకు చూపారు). వేలకోట్లు ఖర్చుపెట్టిన పనులు తెలంగాణ సీఎం అడగగానే ఆపడం ఎక్కడైనా ఉంటుందా, ఇది రాయలసీమ ప్రజల గొంతు కోయడం కాదా, ఎక్కడైనా గురుదక్షిణ ఇస్తారు కానీ ఇక్కడ శిష్యదక్షిణ ఇచ్చాడు చంద్రబాబు రేవంత్ కు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై గ్రీన్ ట్రిబ్యునల్ లో వాదనలు జరిగే సమయంలో ఉద్దేశపూర్వకంగా ఏపీ ప్రభుత్వం వాదనలు వినిపించలేదు, రాయలసీమ తాగునీటి అవసరాలకు ఈ ఎత్తిపోతల పథకం కడుతున్నామని ఒక మాట మీరెందుకు చెప్పలేకపోయారుఖీ కేంద్రం నుంచి రాయలసీమకు ప్రత్యేక గ్రాంట్స్ ఎందుకు సాధించలేకపోతున్నారునాడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కెపాసిటీ పెంచితే రాయలసీమకు అన్యాయం జరుగుతుందని ఇదే కర్నూలులో నాడు జగన్ గారు జలదీక్ష చేశారు. చంద్రబాబు గారు మీకు రాయలసీమ ప్రజల ఆకాంక్షలు పట్టవా, పాలమూరు రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను కూడా చంద్రబాబు ఆపలేకపోయారు. కారణం ఏంటని మేం ప్రశ్నిస్తున్నాం. మేం కుమ్మక్కై ఆపామని రేవంత్ రెడ్డి ఓపెన్ గా అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారు, చంద్రబాబు మీకు రేవంత్ అంటే కూడా అంత భయమా, లేక శిష్యుడి మీద వాత్సల్యం చూపుతున్నారా, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉండదు, రాయలసీమ గొంతుకోశారు. గుండ్రేవుల రిజర్వాయర్‌ను పూర్తిచేస్తే రాయలసీమలో కొంత కరువు తీరుతుందంటే ఖర్చుపెట్టరు కానీ అమరావతి రాజధాని కోసం లక్ష కోట్లు ఖర్చుపెడుతున్నారు. కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగా కేంద్రంలో బీజేపీ ఉన్నప్పుడు కేంద్రం నుంచి రాయలసీమకు ప్రత్యేక గ్రాంట్స్ ఎందుకు తెప్పించరు, అదే అమరావతి కోసం వేలకోట్లు తెస్తారు. చంద్రబాబు మీరు రాయలసీమ అవసరాలు ఫణంగా మీ శిష్యుడికి ఫణంగా పెడతానంటే రాయలసీమ వాసులు ఎవరూ చూస్తూ ఊరుకోరు. రేవంత్ రెడ్డి మీ కుమ్మక్కు రాజకీయాలపై అంత ధైర్యంగా ప్రకటన చేశారంటే ఏమనుకోవాలి, పోతిరెడ్డిపాడు నుంచి దాదాపుగా 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నా కూడా ఏ ఏడాది కూడా అంత నీటిని తీసుకునే వీలు లేకుండా పోయింది. సుమారుగా రెండు దశాబ్దాల లెక్కలు చూస్తే కేవలం ఒకటి రెండు సంవత్సరాలు మాత్రమే కేటాయించిన నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి తీసుకోగలిగాం, మిగిలిన సంవత్సరాలంతా కరువుతోనే సతమతమయ్యాం. ఖీ రాయలసీమ ప్రాంత టీడీపీ నేతలారా ఇకనైనా నోరువిప్పండిచంద్రబాబు రాయలసీమ ప్రజలు మిమ్మల్ని క్షమించరు, మా ప్రజల భావితరాల అవకాశాన్ని కాలరాశారు, రాయలసీమ కరువు కాటకాలతో వలసలు వెళ్ళేలా చేసిన చేసిన పాపం చంద్రబాబుదే, రాయలసీమ టీడీపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులను ప్రశ్నిస్తున్నాం, మీకు పదవులు ముఖ్యమా, మీ ప్రాంత ప్రజల మనోభావాలు ముఖ్యమా, మీరు తేల్చుకుని సమాధానం చెప్పండి, సీమ ప్రజల గొంతు కోస్తుంటే చూస్తూ ఊరుకుంటే మీ భవిష్యత్‌ను ఇక్కడి ప్రజలు తేలుస్తారు, మీరు చంద్రబాబును నిలదీయలేకపోతే రాయలసీమ ప్రజలు మీకు సమాధి కట్టడం ఖాయమని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలకోసం నోరువిప్పాలని, ప్రశ్నించకపోతే రాయలసీమ ద్రోహులుగా మిగిలిపోవడం ఖాయమని హెచ్చరించారు. దీనిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందన్న మోహన్ రెడ్డి.. రాయలసీమ ప్రాంత ప్రజలు, రైతులతో కలిసి ఉద్యమిస్తామని తేల్చి చెప్పారు. వైయస్.జగన్ మళ్ళీ సీఎం అవగానే ఈ పనులు మొదలుపెట్టి రాయలసీమ ప్రజల ప్రయోజనాలకు కంకణ బద్దులమవుతామని స్పష్టం చేశారు.

# వ్యక్తిగత ప్రయోజనం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన చంద్రబాబు




అనంతపురం**(లక్ష్యం న్యూస్)** : 999 కేవలం తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, ఆయనకు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మండిపడ్డారు. అనంతపురం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... తన వల్లే రాయలసీమ లిఫ్ట్ స్కీం ఆగిందని తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి... పనులు నిలిపివేతకు బాబు అంగీకరించారంటూ అసెంబ్లీ సాక్షిగా చేసిన ప్రకటనే వారిద్దరి రహస్య బంధాన్ని బట్టబయలు చేసిందని స్పష్టం చేశారు. దీనిపై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. చంద్రబాబు తీరుతో రాయలసీమ వాసుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. చంద్రబాబు సీఎంగా ఉండగా ఆల్మట్టి డ్యామ్ నిర్మాణం జరిగిందని.. తాజాగా మరలా కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డ చంద్రబాబు తీరువల్ల రాయలసీమ ప్రాజెక్టులన్నీ నిర్వీర్యమవుతాయని మండిపడ్డారు. వైయస్.జగన్ హయాంలో రూ.3850 కోట్లతో ప్రారంభిస్తే... ఆ పనులను ముందుకు తీసుకెళ్లడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...ఖ చేతకాని ప్రభుత్వమిది..రాయలసీమ ప్రాంత ప్రాజెక్టులకు అధికారికంగా కేటాయించబడిన నీటిని పూర్తిగా వినియోగించుకోవడానికి అనువుగా వైయస్.జగన్ హయాంలో ప్రారంభించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఆపుచేయించామన్న తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే... ఏపీ సీఎం చంద్రబాబు చేతగానితనానికి నిదర్శనం. ఈ విషయంలో అవసరమైతే నిజనిర్ధారణ కమిటీ వేసి విచారణ చేద్దాం, చంద్రబాబుతో జరిగిన ఏకాంత సమావేశంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను ఆపివేయాలని కోరితే దానికి బాబు అంగీకరించాడన్న ఏకంగా అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన చంద్రబాబు వైఫల్యానికి నిదర్శనం. ఇంత నగ్నంగా తెలంగాణా సీఎం వాస్తవాన్ని భయటపెట్టిన తర్వాత కూడా ఇంకా చంద్రబాబుకు ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక అర్హత ఎక్కడ ఉంది?ఖి స్వప్రయోజనాల కోసం రాష్ట్రం తాకట్టు...తన స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను, అత్యంత కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టడాన్ని ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామాకు సిద్ధం కావాలి. చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకించాలి. రాయలసీమ ప్రాజెక్టుల కోసం సుదీర్ఘ పోరాటం జరిగింది. ప్రభుత్వాల నిర్లక్ష్యం, ప్రకృతి నిరాదరణ కారణంగా బీడుబారి, కరువు బారిన పడిన ఈ ప్రాంతంలో కేవలం మిగులు జలాలు, ఇతర ప్రాజెక్టులు ఆధారంగానే నడుస్తున్నాయి. ఇవి కూడా ఎప్పుడు ఆగిపోతాయో, వీటి వీళ్ల నీళ్లు అందని పరిస్థితి వస్తుందేమోనని రాయలసీమ వాసులు ఆందోళన చెందుతున్నారు.ఖి నోరు మెదపని చంద్రబాబు...ఇవాళ ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519 నుంచి 524 మీటర్లకు పెంచుతూ తీర్మానించిన క్యాబినెట్ రూ.70 వేల కోట్లతో త్వరితగతన ఈ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఆ సందర్భంలో కూడా మాది డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే చంద్రబాబు.. తనకు అత్యధికంగా ఎంపీలున్నా.. నోరు మెదపలేదు. గతంలో కూడా చంద్రబాబు కీలకంగా ఉన్నప్పుడే... ఆల్మట్టీ డ్యామ్ ఎత్తుపై నిర్ణయాలు జరుగుతున్నప్పుడు ఆయన రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడ్డారు. ఇవాళ మరలా ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే ప్రక్రియ పూర్తైతే రాయలసీమ ప్రాజెక్టులకు నీరందరడమే గగనం అవుతుంది. గాలేరు-నగరి, హంద్రీ నీవా లాంటి ప్రాజెక్టులన్నీ పూర్తిగా నిర్వీర్యం అవ్వడం ఖాయం. ఈ విషయంలో చంద్రబాబు వైఖరి దారుణం. ఖి వైయస్.జగన్ హయాంలోనే ప్రారంభం...వైయస్.జగన్ సీఎంగా ఉన్నప్పుడు పోతురెడ్డిపాటు ద్వారా కేటాయించిన నీటిని పూర్తిగా వినియోగించుకోవడానికి దాదాపు రూ.3850 కోట్లతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించారు. తొలిదశ పనులు ప్రారంభించే సమయంలో గ్రీన్ ట్రిబ్యునల్, ఎక్స్ పెర్ట్ అప్రైజల్ కమిటీ ద్వారా దానికి బ్రేక్ పడింది. అయితే తాగునీటి అవసరాల కోసమే పనులు చేశాం, పర్యావరణ అనుమతులతో ఈ మాత్రం చేసుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని గట్టిగా వాదించి.. పనులు కొనసాగించడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసినంది.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అంటేనే వైయస్.జగన్ అనే సంకుచిత ఆలోచనలతో చంద్రబాబు వ్యవహరించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను కొనసాగించాలని ప్రజా సంఘాలు సైతం చంద్రబాబుపై ఒత్తడి తెచ్చారు. కానీ అసెంబ్లీ సాక్షిగా తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటల ద్వారా వాళ్లిద్దరి మధ్య ఉన్న సంబంధం బయటపడింది. రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడు... వాళ్లిద్దరి అవినాభావ సంబంధం గురించి ఓటుకు నోటు కేసు నుంచి అందరికీ తెలుసు. వాళ్లిద్దరూ ఒకరికోసం ఒకరు త్యాగాలు చేసుకుంటున్న విషయము కూడా తెలుసు. కాంగ్రెస్ పార్టీ సీఎం అయిన రేవంత్.. ఎన్డీయే భాగస్వామి అయిన చంద్రబాబుకు ఉన్న లాలూచీ కూడా అందరికీ తెలుసు.చంద్రబాబు ఇంత నిస్సిగ్గుగా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడటాన్ని ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకించాలి. ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత చంద్రబాబుకి లేదు. ఏ మొహం పెట్టుకుని చంద్రబాబు సమాధానం చెబుతారు. ఓ రాష్ట్ర సీఎంగా రేవంత్ రెడ్డి తాను చంద్రబాబునాయుడిని ప్రభావితం చేయడం వల్లే... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిచిపోయాయని ఆధారాలతో సహా నిరూపిస్తానంటే.. టీడీపీ నేతలు దీనిపై ఏం సమాధానం చెబుతారు.101 టీఎంసీల నీళ్లు పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు రావాల్సి ఉంటే.. రెండు దశాబ్దాల కాలాన్ని తీసుకుంటే ఒకటి, రెండు సందర్భాల్లో మినహా ఎప్పుడూ రాయలసీమకు హక్కుగా రావాల్సిన నీళ్లు రాలేదు. ఇలాంటి పరిస్థితుల్లో వైయస్.జగన్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తే... మరోవైపు చంద్రబాబు వైఖరి కారణంగా ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఖి అక్రమ ప్రాజెక్టులపై ఎందుకు మౌనం?మరోవైపు తెలంగాణాలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ దాదాపు రూ.950 కోట్లు ఫైన్ విధించినా కూడా పాలమూరు-రంగారెడ్డి, డిండి లాంటి ప్రాజెక్టులను ఏ మాత్రం ఖాతరు చేయకుండా తెలంగాణా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుంది. అయినా చంద్రబాబు నాయుడు తెలంగాణా అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను ఆపడానికి ఏ మాత్రం ప్రయత్నం చేయడం లేదు. అదే సమయంలో కృష్ణా జలాల వివాదంలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్, సుప్రీం కోర్టు తీర్పు, రాష్ట్ర విభజన చట్టం చెప్పిన దానికి భిన్నంగా విచారణ ముందుకు కొనసాగుతోంది. గతంలో సుప్రీంకోర్టు తీర్పుకి విరుద్ధంగా, విభజన చట్టానికి భిన్నంగా కె డబ్ల్యూ టీ -1 అవార్డుని పునహ్ సమీక్షించడానికి వీల్లేదని వైయస్.జగన్ దాన్ని ఆపించింది. ఇవాళ మరలా కేంద్రంలో ఉన్న ప్రభుత్వం పునహ్ సమీక్ష చేసి మనకు కేటాయించిన జలాల్లో మార్పులు చేస్తే రాష్ట్ర ప్రాజెక్టులన్నీ తలక్రిందులవుతాయి, మన ప్రయోజనాలు దెబ్బతింటాయని తెలిసినా ఈ ప్రభుత్వం పేలవంగా ప్రవర్తించింది. కేవలం తనపై ఉన్న అవినీతి కేసులను ఎత్తివేయించుకోవడానికే చంద్రబాబు తలక్రిందులుగా తపస్సు చేస్తున్నాడు. తనకున్న అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి కేసుల నుంచి బయటపడే ప్రయత్నం చేస్తూ.. తనమీదున్న అవినీతి కేసుల్లో వాదించడానికి వచ్చిన లాయర్లకు రూ.కోట్లలో ప్రజాధనాన్ని దోచిపెడుతున్నాడు. తనపై ఉన్న కేసుల నుంచి బయటపడ్డానికి కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్న చంద్రబాబు.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటుంటే ఎందుకు సమర్ధవంతమైన అడ్వకేట్లను నియమించలేకపోతున్నాడు. ఖి రాయలసీమపై మమకారం లేని బాబు...చంద్రబాబుకు ఎప్పుడూ రాయలసీమ ప్రాంత ప్రయోజనాలపై చిత్తశుద్ధి లేదు. ఈ ప్రాంత ప్రజల పట్ల ఆయన ఏనాడూ మానవత్వంతో వ్యవహరించలేదు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంత ప్రాజెక్టులపై కనీస శ్రద్ద చూపని చంద్రబాబు... జీతభత్యాలు కూడా చెల్లించలేదు. వైయస్.రాజశేఖర్ రెడ్డి సీఎం అయిన తర్వాత హంద్రీనీవా, గాలేరు-నగిరి ప్రాజెక్టు పనులు పరుగులెత్తించారు. అందువల్లే అనంతపురం వంటి జిల్లాలో గొప్ప మేలు జరిగింది. ప్రజలు కొద్దో గొప్పో సంతోషంగా ఉన్నారు.కానీ చంద్రబాబు ప్రభుత్వం అనంతపురం జిల్లాకు కేటాయించిన నీటినే తీసుకుని రాలేకపోతుంది. వైయస్.జగన్ హయాంలో రూ.6,500 కోట్లతో హంద్రీ నీవా కాలువ విస్తరణ ద్వారా 6 వేల క్యూసెక్కులు నీటిని తీసుకునిపోయే విధంగా నిర్మించడానికి టెండర్లు కూడా పిలిచారు. కానీ చంద్రబాబు సీఎం అయిన తర్వాత రూ.3 వేల కోట్లతో కేవలం రూ.3,500 క్యూసెక్కులకు కాలువల సామర్ధ్యాన్ని తగ్గించారు. దీనిపై పూర్తస్థాయి విచారణ జరపాలి. వైయస్.జగన్ హయాంలో హంద్రీ-నీవాను గాలేరు-నగరితో లింక్ చేయడం ద్వారా అనంతరపురం వరకే దీన్ని పరిమితం చేయకుండా.... రూ.1500 కోట్లతో ఈ రెండు ప్రాజెక్టుల లింక్ పనులు కోసం ఖర్చుపెట్టారు. కానీ చంద్రబాబు సీఎం అయిన తర్వాత ఈ రెండు ప్రాజెక్టుల అనుసంధానం ఆగిపోయింది. దీనికి కేవలం చంద్రబాబుకు చిత్తశుద్ధి లేకపోవడమే కారణం. కానీ ఇవాళ కళ్లముందు చేయడానికి అవకాశం ఉన్న ప్రాజెక్టులను గాలికొదిలి... ఈ ప్రాంత ప్రయోజనాలను గాలికొదిలి మభ్యపెట్టే మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు. టీడీపీ ప్రజాప్రతినిధులు కూడా ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కాపాడ్డానికి చంద్రబాబును నిలదీయాలి. వైయస్.జగన్ ప్రారంభించి దాదాపు పూర్తి చేసిన మెడికల్ కాలేజీలను ఎందుకు అడ్డుకుంటున్నారు? వెనుకబడిన ప్రాంతాలపట్ల, ఈ విద్యార్థుల పట్ల మీ వైఖరేంటి అన్నది ప్రజలకు అర్ధం అవుతుంది. రాయలసీమ నుంచి వచ్చిన మీరు ఎందుకు ఈ ప్రాంత ప్రజల గురించి ఆలోచన చేయడం లేదు? అమరావతి కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు. అమరావతి నిర్మాణం కంటే అక్కడ వచ్చే కమిషన్ల మీదే మీ దృష్టి ఉందన్నది అందరికీ అర్ధం అవుతుంది. రాష్ట్రంలో మిగిలిన ప్రాంత ప్రజల బాధలు గురించి కూడా ఆలోచన చేసే తీరిక చంద్రబాబుకి లేకుండా పోయింది. ప్రశ్నించాలని నీతులు చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. అసలు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల్లో ఏం జరుగుతుందో కూడా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అర్ధం కావడం లేదు, ఆయన ప్రశ్నించే పరిస్థితుల్లో లేదు. ఆయన కూడా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకురేవంత్ రెడ్డికి చంద్రబాబు, టీడీపీ నేతలు ఏం సమాధానం చెప్తారని విశ్వేశ్వరరెడ్డి నిలదీశారు. ఏ మాత్రం నైతికత ఉన్న చంద్రబాబు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు
## వివరిస్తానన్న సీఎం



**(లక్ష్యం న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచనల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# రసవత్తరంగా
# బెంగాల్ రాజకీయం

పశ్చిమ బెంగాల్ ప్రస్తుతం ఒక నిర్ణయాత్మక రాజకీయ పర్వంలో ఉంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్రం సిద్ధమవుతోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 2011లో లెఫ్ట్ ఫ్రంట్‌ను ఓడించినన తర్వాత తొలిసారిగా రాష్ట్ర రాజకీయ వాతావరణం కాస్త గందరగోళంగా, అస్థిరంగా ఉంది. ఒకప్పుడు మమతా బెనర్జీకి ఎదురులేదు. ఆమె వ్యక్తిత్వం, మార్పు తీసుకువస్తానన్న ఆమె వాగ్దానం చుట్టూ తిరిగిన రాజకీయ కథనం ప్రస్తుతం మరింత గందరగోళాన్ని ప్రతిబింబిస్తోంది. 15 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఎంసి సర్కార్‌కు ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగానే ఉంది. ఇక బిజెపి రాష్ట్రంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఒకప్పుడు దాదాపు కనుమరుగైన స్థితినుంచి వామపక్షాలు కోలుకుని కాస్త తమ ఉనికిని చాటుకుంటున్నాయి. ఇక కోల్‌కతా సివిల్ పోల్స్ ఫలితాలు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా రోడ్ షోలు సంస్థాగత జోక్యం, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో మారుతున్న రాజకీయ సెంటిమెంట్లు రాబోయే ఎన్నికల ఫలితాలు 2021 మాదిరిగా ఉండబోవని సూచిస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో రాజకీయచిత్రం మారవచ్చు. త్రిముఖ పోటీలే ఉండవచ్చు. ప్రతి పార్టీ మరో పార్టీతోనే కాక, సొంత పార్టీలో తిరుగుబాటుదారులతో గట్టి పోటీ ఎదుర్కొనే పరిస్థితి రావచ్చు. 15 ఏళ్ల పాలన ప్రభుత్వ వ్యతిరేకతనే కాదు పాలకులకు అలసటను కూడా తెస్తుంది. ప్రభుత్వ నియామకాల్లో అవినీతి ఆరోపణలు, స్థానిక విద్యుత్ బ్రోకర్లపై పెరుగుతున్న ఆగ్రహం, సంక్షేమ పథకాల లబ్ధి పంపిణీలో రాజకీయ జోక్యంపై ఆందోళనలు ఉండనే ఉన్నాయి. ఒకప్పుడు భావోద్వేగశక్తిగా, విప్లవాత్మకంగా భావించిన మా మాటీ -మనుష్ కథనం ఆరోపణలకు కేంద్రంగా మారింది. అధికార వికేంద్రీకరణ వల్ల కొన్ని చోట్ల నియంత్రణ మరింత కఠినంగా మారింది. అయినా, బెంగాల్‌లో ప్రభుత్వ వ్యతిరేకత అంత తీవ్ర స్థాయిలో లేదు. వ్యవస్థపై అసంతృప్తి ఉన్నా, మమతా బెనర్జీని తిరస్కరించే అంతగా మారలేదు. రాష్ట్రంలో పేద కుటుంబాలకు అండగా మమతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్ష్మీ భండార్, కన్యశ్రీ, స్వాస్థ్య సతి, రూపశ్రీ వంటి సంక్షేమ పథకాలు ఆమెకు వ్యక్తిగతంగా తిరిగి అధికారం అందించే గ్యారంటీగా నిలుస్తున్నాయి. బెంగాల్‌లో ఉన్న సెంటిమెంట్ ప్రభుత్వంలో మార్పును డిమాండ్ చేసే స్థాయిలో లేదు. టిఎంసి ప్రభుత్వం స్థానిక నాయకత్వంపై వస్తున్న ఆరోపణలను చక్కదిద్ది, సజావుగా సంక్షేమం అందేటట్లు చూడగలమని ఒప్పించాలి. ప్రభుత్వం మనుగడ సాగించాలంటే ఇది తప్పదు. మమతా బెనర్జీ ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించి, అధికారం తిరిగి చేజిక్కించుకునేందుకు తగిన విధంగా మార్చగలరా అన్నదే అధికార పార్టీ ఎదుర్కొంటున్న ప్రశ్న. కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో సంక్లిష్టతకు తగిన సమాధానం దొరికింది. టిఎంసి విజయం సాధించి మహా నగరంపై తన నియంత్రణ నిలుపుకుంది. పాలక పార్టీకి ప్రస్తుతానికి ముఖ్యమైన ఆధిక్యత లభించింది. కోల్‌కతా కేవలం ఓ నగరం కాదు. రాజకీయంగా బలమైన ఘనమైన అడ్డా. దానిని నిలుపుకోవడం వల్ల క్షేత్రస్థాయిలో విమర్శలు, ఎన్నికలలో ఓటర్ల మద్దతు తగ్గుతుందన్న వాదనలో అర్థం లేదనే ప్రభుత్వ ధీమాకు బలం చేకూరింది. బిజెపికి సంబంధించినంత వరకూ స్థానిక ఎన్నికలు ఆ పార్టీ సంస్థాగత లోపాలను బయటపెట్టాయి. గత పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ దీటైన బలాన్ని ప్రదర్శించినా, నగర రాజకీయాల యంత్రాంగంలో తనను మమేకమైపోయేందుకు చేస్తున్న కృషిలో అది చాలా కష్టపడింది. వార్డు స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం కాకపోవడం అభ్యర్థుల ఎంపికలో లోపాల వల్ల బిజెపి చెప్పినంత బలంగా తనను తాను నిరూపించుకోలేకపోయింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పదేపదే పర్యటనలు, రోడ్ షోలు, ఘనమైన ప్రసంగాలు, ఈ లోపాన్ని సవరించడమే లక్ష్యంగా పెట్టుకుని సాగాయి. బెంగాల్‌ను కైవసం చేసుకోవడం తమ పరిధికి మించిన పనిగా అంగీకరించేందుకు బిజెపి ఇష్టపడడం లేదని ఆయన ఉనికి సూచిస్తోంది. ఈ రోడ్ షో వల్ల రెండు ప్రయోజనాలు. అవి పార్టీ కేడర్‌ను ఉత్తేజపరుస్తాయి. కేంద్ర నాయకత్వం తమకు రాష్ట్రంలో అండగా ఉందని మద్దతుదారులకు భరోసా కల్పిస్తాయి. అయినా, రాష్ట్రంలో నమ్మకమైన నాయకత్వం నిర్మాణంలో, అంతర్గత వర్గ వివాదాలు, అస్థిరతను చక్కదిద్దడంలో ఇటువంటి ప్రయోగాలు ఏమాత్రం పనిచేస్తాయనే ప్రశ్న మిగిలే ఉంది. బిజెపి ప్రచారం ఎక్కువగా శాంతి భద్రతలు పరిరక్షణ, రాజకీయ హింసను నిర్మూలన, సుస్థిరమైన పాలన వంటి వాగ్దానాలకే పరిమితమైంది. అయితే, దానిని విజయం అది ఏ మేరకు బెంగాల్ నిర్దుష్ట మోడల్ పాలన అందించగలదనే అంశంపైనే ఆధారపడి ఉంది. మరో పక్క, లెఫ్ట్‌ఫ్రంట్ ఆచీతూచి అడుగులు వేస్తూ తన బలాన్ని పెంచుకునే స్థితిలో ఉంది. దీనిని పునరుజ్జీవనం గా అనలేం కానీ, పూర్తిగా తోసిపుచ్చలేం. కోల్‌కతా, అనేక జిల్లాలలో లెఫ్ట్‌ఫ్రంట్ ఓట్ల షేర్ మెరుగైంది. టిఎంసి, బిజెపి రెండింటి పట్ల భ్రమలు కోల్పోయిన ఒక వర్గం పాలక పక్షానికి ప్రత్యామ్నాయంగా కాకుండా రాజకీయ శూన్యం భర్తీ చేసేదిగా వామపక్షం వైపు చూస్తోంది. చాలామంది యువకులు, యువ ఓటర్లు, ముఖ్యంగా విద్యార్థులు, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు వామపక్షాల వైపు మొగ్గుచూపుతున్నారు. వామపక్షం పాలనలో నిబద్ధతతో పని చేసిన పాలనా వ్యవస్థలను జ్ఞప్తి చేసుకుంటున్నారు. వామపక్షాలు గతంపై ఆధారపడకుండా, నిరుద్యోగం, ఆర్థిక అనిశ్చితి, సామాజిక ఆందోళనలను ఎదుర్కొంటున్న ఈ తరానికి తమ పాలన ఎలా ఉంటుందో వ్యక్తపరచి, నచ్చచెప్పడం, సందర్భోచితంగా మారడం అవసరం. 2026 ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభంజనం వచ్చే అవకాశం లేనందున, సంప్రదింపులే కీలకం కాగలవు. సంఖ్యాపరంగా, సంస్థాగత కోణంలోనే కాక, పాలనాపరంగా టిఎంసి అధికారం వల్ల సంక్రమించిన ప్రయోజనాన్ని నిలుపుకుంటుంది. మమతా బెనర్జీ వ్యక్తిగత చరిష్మా, వ్యక్తిగతంగా ప్రజలతో మమేకమయ్యే స్వభావం, నాయకత్వం, సంక్షేమ పథకాలు ఆ పార్టీకి కొండంత బలం. బిజెపికి కేంద్రంలో జాతీయ స్థాయిలో అధికారం వల్ల ప్రయోజనం. ఎన్నికలను ఓ సైద్ధాంతిక పోరుగా మార్చే సామర్థ్యం, సమృద్ధిగా ఆర్థిక పరమైన వనరులు, మార్పు తీసుకు వస్తామని చేస్తున్న వాగ్దానం, ప్రజలను ఒప్పించే సామర్థ్యం అండగా నిలవవచ్చు. వామపక్షాలు, కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల పరమైన వాదన కన్నా, నైతికపరమైన భరోసా కల్పించేందుకు సిద్ధమవుతున్నాయి. రాజకీయంగా తెరమరుగయ్యారని భావించే ఓటర్లకు, తక్షణ విజయం కోసం కాకపోయినా, ఆ రెండు పక్షాలకు వ్యతిరేకంగా ఓటు వేయాలనుకునే వారికి తగిన ప్రత్యామ్నాయంగా నిలిచే అవకాశం ఉంది. బెంగాల్ ఓటర్లు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. బెంగాల్ లో రాజకీయపరమైన ప్రశ్న ఏమిటంటే, ఎవరు ఎవరిని ఓడించగలరు అని కాదు. ఎవరు విశ్వసనీయమైన పాలన అందించగలరు అన్నదే. టిఎంసి ఓటర్లను గతంలో మాదిరిగానే ఆదరించమని అడుగుతోంది. బిజెపి తమను ప్రత్యామ్నాయంగా భావించి ఓటర్లు రిస్క్ తీసుకోవాలని కోరుతున్నాయి. ఇక వామపక్షాలు తమను కూడా మరో ప్రత్యామ్నాయంగా చూడాలని అడుగుతున్నాయి. ఈ ప్రతిపాదనలు ఏవీ విజయానికి హామీ ఇవ్వవు. సాధారణ రాజకీయాల విభిన్న దృక్పథాన్ని ప్రతిబింబిస్తాయి. పశ్చిమ బెంగాల్ ఈ ఎన్నికల్లో రెండు వ్యక్తిత్వాలలో దేనివైపు మొగ్గుచూపాలనే రాష్ట్రంగా కాక, సొంత రాజకీయ భవిష్యత్ కోసం చర్చిస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నది. ప్రజలలో చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఈ చర్చలు ఎలా ఉన్నాయంటే, 2026 తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయి. 15 ఏళ్లగా పాతుకుపోయిన సర్కార్‌ను కూల్చివేసి, కొత్త రాజకీయ వ్యవస్థను నిర్మిస్తే, వచ్చే ఐదేళ్లు ఆ క్రమం పరిణతి చెందుతుందా, మార్పు సాధ్యమవుతుందా, కొత్త దశ పోటీకి దారితీస్తుందా అనే గురించి కూడా కావచ్చు. కౌంట్ డౌన్ మొదలైంది. 2026లో ప్రజలు ఇచ్చే తీర్పు ఏ పార్టీకి అధికారాన్ని కట్టబెడుతుందని కాక, బెంగాల్ ఏ పాలనా దృక్పథాన్ని విశ్వసించేందుకు సిద్ధంగా ఉందో వెల్లడిస్తుంది.

# పోలవరం జిల్లాలో పోలవరం మిస్




ఏలూరు, **(లక్ష్యం న్యూస్)**

మైసూరు బోండాలో మైసూరు ఉండదు" అన్న సామెతను గుర్తు చేసేలా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ఒక కొత్త చర్చ మొదలైంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న జిల్లాల పునర్విభజన నిర్ణయంతో "పోలవరం జిల్లాలో పోలవరం ఊరే లేకపోవడం ఎలా?" అనే ప్రశ్న ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ నిర్ణయం సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో అధికారికంగా ఆమోదం పొందడంతో రాజకీయంగా, పరిపాలనపరంగా విస్తృత చర్చకు దారితీసింది.మంత్రివర్గ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చ జరగగా, జిల్లాల పునర్విభజనపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులను కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ నిర్ణయం మేరకు రాష్ట్రంలో రెండు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న 26 జిల్లాల్లో 17 జిల్లాల్లో సరిహద్దులు, మండలాలు, డివిజన్లలో మార్పులు చేయనున్నారు. మిగిలిన 9 జిల్లాలు ఎలాంటి మార్పులు లేకుండా యథాతథంగా కొనసాగనున్నాయి.ఈ నిర్ణయాల్లో అన్నమయ్య జిల్లా ( కేంద్రం మార్పు ఒక అంశంగా నిలవగా, పోలవరం జిల్లాలో పోలవరం గ్రామం లేకపోవడం మరింత చర్చకు దారి తీసింది. దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ స్పష్టత ఇచ్చారు. గత 18 నెలలుగా రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన చెప్పారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేసినట్లు వివరించారు.పోలవరం జిల్లా పేరు ఉన్నప్పటికీ పోలవరం గ్రామం ఏలూరు జిల్లాలోనే కొనసాగడంపై విలేకరులు ప్రశ్నించగా, మంత్రి ఆసక్తికర ఉదాహరణ ఇచ్చారు. ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరు కృష్ణా జిల్లా లో ఉన్నప్పటికీ, విజయవాడకేంద్రంగా ఏర్పడిన జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదే తరహాలో నిర్వాసిత ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని జిల్లాకు పేరు పెట్టడం పరిపాలనా అవసరాల కోసమేనని వివరించారు.ప్రజల నుంచి వచ్చిన సూచనలు, ఫిర్యాదుల ఆధారంగా కొన్ని మండలాలు, డివిజన్లను మార్చామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా జిల్లాలను విభజించడం వల్లే ఇలాంటి సమస్యలు వచ్చాయని, ఆ లోపాలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంపై నాదెండ్ల మనోహర్ కూడా స్పందిస్తూ, అప్పట్లో పారదర్శకంగా విభజన జరిగి ఉంటే ఇలాంటి గందరగోళం ఉండేదే కాదన్నారు.జిల్లా కేంద్ర హోదా కోల్పోతున్న రాయచోటి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ( హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మండిపల్లి రామప్రసాద్ కు ఈ నిర్ణయాలపై ముందుగానే వివరించామని తెలిపారు. మొత్తంగా ఈ మార్పులన్నీ రాజకీయ లాభాల కోసం కాకుండా, పరిపాలన సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సేవల కోసమేనని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# అట్టహాసంగా మాజీ ప్రధాని వాజ్ పేయి విగ్రహావిష్కరణ

**గుంటూరు జనవరి 4 (లక్ష్యం న్యూస్)**

యావత్ భారత్ జాతి గర్వించదగిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి అని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ పేర్కొన్నారు. లక్ష్మీపురం జంక్షన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో,గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర,పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి,తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్,టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు పాల్గొన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. దేశానికి మూడుసార్లు ప్రధానిగా వ్యవహరించి 60 సంవత్సరాల పాటు పార్లమెంటేరియన్ గా పనిచేసి అజాతశత్రువుగా నిలిచిన వ్యక్తి వాజపేయి అని కొనియాడారు. 1998లో అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించి దేశాన్ని ప్రబల శక్తిగా మార్చారన్నారు. అలాగే లాహోర్ బస్సుయాత్ర నిర్వహించి పాకిస్తాన్ తో పాటు పోరుగు దేశాలతో స్నేహ సంబంధాలను కాంక్షించారన్నారూ. కేవలం పరిపాలకునిగా మాత్రమే కాకుండా, పార్టీకి నిబద్ధత




కలిగిన వ్యక్తిగా పనిచేశారన్నారు. అలాగే ఆయన స్వయంగా కవి, హాస్య చతురత కలిగిన వ్యక్తి అని కొనియాడారు. అటువంటి మహానుభావుని వ్యక్తిత్వాన్ని విమర్శించిన వారు లేరంటే, అతిశయోక్తి కాదు. వాజపేయి ఆలోచన విధానాన్ని, పాలనా దక్షతను అందిపుచ్చుకొని కూటమి ప్రభుత్వం, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ,దేశభక్తికి, క్రమశిక్షణకు అంకితం అవుతుందని ప్రకటించారు. వాజ్ పేయ్ జీవితాన్ని ఆవిష్కరించారు.ఆయన దేశానికి చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తు చేశారు.గుంటూరు నగరంలో ఆమహానీయుని విగ్రహం ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరువూరు మెప్మ పాపాల పుట్టలో తవ్విన కొద్దీ పాములు వెలుగులోకి వస్తున్నాయి




**లక్ష్యంన్యూస్ ,ప్రతినిధి: తిరువూరు, జనవరి 4:**

మున్సిపాలిటీ మెప్మా పరిధిలో రుణాల మంజూరులో జరిగిన అక్రమాలు తవ్విన కొద్ది వెలుగుచూస్తున్నాయి..ప్రాథమిక సమాచారం ప్రకారం ఇప్పటి వరకు అనధికార గ్రూపుల పేరిట తీసుకున్న రుణాలు రూ.17 కోట్లకు చేరింది..దీనిలో మెప్మా అధికారులతో పాటు, బ్యాంకర్లు, సీనియర్ డ్వాక్రా లీడర్లు, ఆర్థిక పాత్ర ఉన్నట్లు ఇప్పటికే మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, కలెక్టర్కు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ.. మున్సిపల్ శాఖ మంత్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ కు సోమవారం ఫిర్యాదు చేస్తున్నట్లు సమాచారం.

# రాజధాని అభివృద్ధికి ఆటంకాలు సరికాదు: గ్రామస్తులు, యువత ఆవేదన

**మంగళగిరి జనవరి 04 (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ రాష్ట్ర రాజధాని అభివృద్ధిని వేగవంతంగా చేపడుతున్న నేపథ్యంలో, మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధించిన పనులు జోరుగా కొనసాగుతున్నాయి. రహదారుల నిర్మాణం, జాతీయ స్థాయి సంస్థల స్థాపన, పరిశ్రమల అభివృద్ధి వంటి అంశాల కోసం భారీ వాహనాల రాకపోకలు అనివార్యంగా మారాయని రాజధాని ప్రాంత ప్రజలు పేర్కొన్నారు...రాజధాని అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వమే కాకుండా ప్రజల సహకారం కూడా అవసరమని వారు అన్నారు. ప్రస్తుతం ఒకే ప్రధాన రహదారి ద్వారా భారీ వాహనాలు ప్రయాణిస్తున్నప్పటికీ, ఇది అభివృద్ధి ప్రక్రియలో భాగమేనని తెలిపారు. అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి ఘటనలు కొంచెం ఆందోళనగా ఉన్నాయని రాజధాని ప్రాంత గ్రామస్తులు, యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజధాని అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు, భవిష్యత్ అవకాశాలు లభిస్తాయని వారు స్పష్టం చేశారు.రాజధాని అభివృద్ధికి ఆటంకాలు సృష్టించకుండా, అందరూ కలిసి రాష్ట్ర పురోగతికి తోడ్పడాలని గ్రామస్తులు పిలుపునిచ్చారు




# పశ్చిమ ఇబ్రహీంపట్నంలో జనవరి 06, 08 న రాష్ట్ర స్థాయి మెన్స్ ఉమెన్స్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు

పశ్చిమ ఇబ్రహీంపట్నం కమిటీ ఆధ్వర్యంలో

ఆహ్వానించువారు కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి ఫణి




**లక్ష్యం ,న్యూస్ ప్రతినిధి:**

మైలవరం జనవరి 4 పశ్చిమ ఇబ్రహీంపట్నంలో సంక్రాతి సందర్భంగా ఈ నెల 06 మరియు 08వ తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ మెన్స్ ఉమెన్స్ పోటీలు జరగనున్నాయి. పశ్చిమ ఇబ్రహీంపట్నం కమిటీ ఆధ్వర్యంలో స్థలం ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ గ్రౌండ్ నందు ప్రతి రోజు సా"గం. 04-00ల నుండి మ్యాచ్ లు నిర్వహిస్తున్నట్లు కొండపల్లి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి రావి ఫణి తెలిపారు.గెలుపొందిన (1) మెన్స్ మొదటి బహుమతి 60000 రూపాయలు, రెండవ బహుమతి 50000 రూపాయలు, మూడవ బహుమతి 40000, (2) ఉమెన్స్ బహుమతి మొదటి బహుమతి 50వేల రూపాయలు, రెండవ బహుమతి 40 వేల రూపాయలు, మూడవ బహుమతి 30 వేల రూపాయలు.

# అత్తోట లో న్యాయవిజ్ఞాన సదస్సు






**కొల్లిపర జనవరి 04 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని అత్తోట గ్రామంలో శనివారం తెనాలి న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఉప సర్పంచ్ దివ్యలా ఏడుకొండలు తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు సెకండ్ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధక చట్టం పై అవగాహన కల్పించారు. మైనర్ బాలికలకు వివాహం జరిపించడం నేరమని, ఏదైనా సమాచారం తెలిస్తే దగ్గర్లో ఉన్న అంగనవాడి కార్యకర్తలకు గాని, పోలీస్ వారికి గాని, తెనాలి న్యాయ సేవాధికారి సంస్థ గాని తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ. ఎన్.సి ప్రసాద్ మరియు సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకానిలో 14 మంది గంజాయి ముఠా అరెస్ట్

**గుంటూరు జనవరి 4 (లక్ష్యం న్యూస్)**




గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులతో పాటు వినియోగిస్తున్న 10 మందిని పెదకాకాని పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఎస్పీ వకుల్ జిందాల్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. నిందితుల నుండి 86 వేల విలువైన4.95కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పెదకాకాని గ్రామంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పాడుబడిన రేకుల షెడులో గంజాయి కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో తమ సిబ్బంది దాడులు చేసి వారిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన ముత్యాల రమణారావు అరకు ప్రాంతం నుండి గంజాయి తీసుకొచ్చి పెదకాకానిలో విక్రయిస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేశామని, అతని పై 4 గంజాయి, డెకాయిట్, ఒక చోరీ కేసు నమోదైందని చెప్పారు. గంజాయి, అసాంఘిక శక్తుల రహిత జిల్లాగా గుంటూరును తీర్చిదిద్దడం కోసం 12 ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గంజాయి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

# వైభవంగా హిందూ సమ్మేళనం




**గుంటూరుజనవరి 4 (లక్ష్యం న్యూస్)**

ఆర్ అగ్రహారం శ్రీ రామనామ క్షేత్రం ప్రాంగణంలో ఆదివారం హిందూ సమ్మేళనం అట్టహాసంగా జరిగింది. ఈ సమ్మేళనంలో ఆర్ఎస్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ అవ్వారు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు అప్పిశెట్టి రంగారావు, ప్రోగ్రాం కన్వీనర్ భవిరిశెట్టి మల్లికార్జునరావు, శివశక్తి ఫౌండర్ కరుణాకరన్ సుగన్, విరుపాక్షనంద స్వామీజీ,సుదర్శన చారి,ప్రియా చౌదరి పాల్గొన్నారు.హిందువులంతా హైందవమతంపై ప్రేమను, మమకారాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇంటిలోనే కులమని గడప దాటితే హిందువులమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సమాజ హితాన్ని కాంక్షిస్తూ హిందూ సమ్మేళనం నిర్వహించడం జరిగిందన్నారు.ఐక్యత తోనే జాతి వికాసం సాధ్యమన్నారు.ఈ హిందూ సమ్మేళనానికి పరిసర ప్రాంత కాలనీయులైన కెవిపి కాలనీ, శ్రీనివాసరావు తోట, సంపత్ నగర్, ఆడప బజార్ ,నల్లచెరువు తదితర ప్రాంతాల నుంచి హైందవ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామీజీల అనుగ్రహం పొందారు.

# రైతుల జీవితాల్లో కూటమి వెలుగులు...

**విద్యుత్ భారం తగ్గించి అన్నదాతకు వెన్నుదన్ను**

**మీడియా సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు**

**మచిలీపట్నం జనవరి 4 లక్ష్యం న్యూస్**




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు కానవస్తున్నాయని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో కొనకళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ విద్యుత్ భారాన్ని తగ్గించి అన్నదాతలకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. జగన్ పాలనలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉండేదన్నారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీల విషయంలో రైతులకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఆక్వా రైతులనుంచి యూనిట్ 3. 50 వసూలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం యూనిట్ ధర రూపాయిన్నరకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు అలాగే జగన్ రెడ్డి పాలనలో 5.19 రూపాయలకు విద్యుత్ కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక 4.70 రూపాయలకే విద్యుత్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా రైతులకు అవసరమైన అన్ని అవసరాలను సమకూర్చే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు.ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు పెంచేది లేదని స్పష్టం చేసిన చంద్రబాబునాయుడు అందుకు కట్టుబడి పాలన సాగిస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించారన్నారు. అధికారంలోకి వచ్చాక వేల కోట్ల ట్రూ ఆఫ్ భారాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా భరించిన విషయాన్ని కొనకళ్ల ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2019 - 24 మధ్య కాలానికి సంబంధించి 4498 కోట్లు ట్రూప్ చార్జీలు చెల్లించాలని ఏపీ ఆర్ సి కూటమి ప్రభుత్వానికి లేఖ రాసిందన్నారు . ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఈ భారాన్ని భరించడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా కొనకల్లు చెప్పారు. 1999లో ఏపీఆర్సి ఏర్పాటైన నాటి నుంచి తొలిసారిగా ట్రూ డౌన్ చార్జీలు నమోదు కావడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణల్లో భాగమేనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సుపరిపాలన ప్రజలకు అందుతుందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. గడిచిన ఐదేళ్ళ జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టనష్టాలకు గురయ్యారన్నారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుంటే వైసీపీ అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. వీటన్నిటి నుంచి ప్రజల దృష్టిని మళ్ళించటానికి వైసిపి నాయకులు దుష్ట రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు .2019లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జగన్ రెడ్డి ఆ సందర్భంగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని ప్రగల్బాలు పలికారని ఆ మాట నెరవేర్చక పోగా ఆయన పదవీకాలంలో రాష్ట్రంలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెరిగాయని ఆరోపించారు. ఫలితంగా 32 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి విద్యుత్తు కొనుగోలు చేసి జేబులో నింపుకున్న వైసిపి దొంగలు కూటమి ప్రభుత్వాన్ని చూసి అసూయకు గురవుతున్నారన్నారు .మూర్ఖపు నిర్ణయాలతో జగన్ రెడ్డి రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని 1. 29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చిన ఘనుడుగా కీర్తికెక్కాడన్నారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ ,కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొరిపాటి గోపీచంద్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బావ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచేనాని, ఆక్వా అభివృద్ధి కమిటీ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, రాష్ట్ర రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ సొంటి శివరాం ప్రసాద్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ ,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు గడ్డం రాజు, మహిళా నాయకురాలు లంకిశెట్టి నీరజ,కరెడ్లసుశీల ,పార్టీ అధికార ప్రతినిధి వసంత్ కుమారి ,పాలపర్తి పద్మజ, మున్సిపల్ కార్పొరేటర్ జంటకుర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మార్క భవన నిర్మాణం కొరకు ప్రతిపాదన





**మచిలీపట్నం జనవరి 4 లక్ష్యం న్యూస్**

చీఫ్ సెక్రటరీ ఉత్తర్వుల ప్రకారం స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకుడు, స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపమని కోరగా, సదరు భవనం నిర్మాణం కోసం చీఫ్ సెక్రటరీ కి ప్రతిపాదనలు పంపటం జరుగు తోంది అని మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు తెలిపారు....పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కొలతలు వేసేందుకు గాను ఆ స్థలాన్ని ఆదివారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ లు పరిశీలించి ఆ స్థలంలో ఉన్న పిచ్చి మొక్కలను మున్సిపల్ జెసిబి తో తొలగించారు...ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు మాట్లాడుతూ....స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట నిర్మించే స్మారక భవనం కోసం గౌరవ చీఫ్ సెక్రటరీ ప్రతిపాదనలు పంపమన్నారని, అందులో భాగంగా ఆ స్థలానికి కొలతలు వేసి ప్లాను వగైరాలు చీఫ్ సెక్రటరీ కి పంపటం జరుగు తోందని తెలిపారు.పట్టాభి స్మారక భవనం నిర్మాణ విషయమై చీఫ్ సెక్రటరీ ఈనెల 7వ తేదీన సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారని కూడా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు తెలిపారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ.....మచిలీపట్నంలో వైసీపీ నాయకుల దుర్మార్గం వల్ల పట్టాభి స్మారక భవనం నిలిపివేయబడిందని, మచిలీపట్నం నగర కార్పొరేషన్ లో వైసీపీ మేయర్, కార్పొరేటర్లు హైకోర్టు వారి ఉత్తర్వులను కూడా గౌరవించకుండా అధికార మదంతో పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం2025 జూలై నెల కౌన్సిల్ సమావేశంలో పెట్టి ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయము తీసుకోకపోవడం చే మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు లు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై ప్రతిపాదనలు పంపితే మంత్రివర్గ క్యాబినెట్ లో చర్చించి తీర్మానిస్తామని చెప్పడంతో మచిలీపట్నంలో ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా పట్టాభి స్మారక భవనం ఏర్పాటవుతుంది అనే నమ్మకం ప్రజల్లో కలిగిందని అన్నారు.మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ నాయకులు పట్టాభి స్మారక భవనం కోసం ఎన్ని కుట్రలు పన్నిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, కూటమి నాయకుల నేతృత్వంలో ప్రజలందరికీ ఉపయోగపడేలా పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి, ఆ భవనం ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ రకాల శిక్షణలు ఇప్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ఆ భవనాన్ని నిర్మించడమే లక్ష్యంగా కూటమి నాయకులు పనిచేస్తున్నారు అన్నారు.



# గొప్ప దేశభక్తుడు స్వతంత్ర భారతి రమేష్

**విజయవాడ: జనవరి 4 లక్ష్యం న్యూస్**

స్వతంత్ర ఉద్యమ రూపక ప్రదర్శన ద్వారా జాతీయోద్యమ స్ఫూర్తి రగిల్చిన గొప్ప దేశభక్తుడు స్వతంత్ర భారతి రమేష్ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం విజయవాడ మొగల్రాజపురంలో స్వతంత్ర భారతి రమేష్ సంస్మరణ సభ జరిగింది. రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం ప్రజలను ఉత్తేజిత పరిచేందుకు రమేష్ దేశవ్యాప్తంగా 150కి పైగా ప్రదేశాల్లో స్వతంత్ర ఉద్యమ రూపకాన్ని ప్రదర్శించిన గొప్ప దేశభక్తుడు అని తెలిపారు. కళాకారుడిగా, నిగర్వి గా, నిస్వార్థపరునిగా, నిరాడంబరునిగా రమేష్ ఖ్యాతి గడించారని తెలిపారు. యువతలో దేశభక్తిని మాతృభాష పట్ల అభిమానాన్ని రగిలించిన రమేష్ చివరి నిమిషం వరకు దేశానికి సేవ చేశారన్నారు. ఈ సందర్భంగా రమేష్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.



# భక్తి శ్రద్ధలతో లక్ష తులసి పూజలో పాల్గొన్న విక్కుర్తి.



**ఘంటసాల జనవరి 4 లక్ష్యం న్యూస్**

ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీకాకుళేశ్వరస్వామి వారి ఆలయంలో నిర్వహించిన లక్ష తులసి పూజా కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.శ్రీకాకుళేశ్వర స్వామి వారి ఆలయంలో లక్ష తులసి పూజ, కుంకుమార్చన 37వ వార్షికోత్సవ కార్యక్రమాలను ఆలయ అర్చకులు, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత అగ్నిహోత్రం భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన లక్ష తులసి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో విక్కుర్తి కుటుంబ సమేతంగా పాల్గొని, పండితుల వేద మంత్రాల నడుమ సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. గ్రామానికి చెందిన మహిళా భక్తులు పెద ఎత్తున పాల్గొని, పూజా కార్యక్రమాలను తిలకించారు.అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్న సమారాధనను విక్కుర్తి శ్రీనివాస్ ప్రారంభించగా, పలువురు భక్తులు పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.37వ వార్షిక ప్రత్యేక పూజ కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ స్వామి, శ్రీ అమ్మవార్లకు పాలాభిషేకం అలాగే రాత్రికి చందన అలంకారాలు నిర్వహించిన విషయం విధితమే.ఆయా కార్యక్రమాలలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీను, భూపతి నాంచారయ్య, బర్మా బుజ్జి,స్థానిక ప్రముఖులు పోతన ఆంజనేయులు, పోతన కాకులేశ్వరరావు, పోతన రాధాకృష్ణ, పోతన రవి, అంబటి నాగరాజు, కొండవీటి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభించిన అన్షి దంత వైద్యశాల..!




**ఎన్టీఆర్ జిల్లా లక్ష్యం ప్రతినిధి, డిసెంబర్. 4 తిరువూరు**

పట్టణ పరిధిలోని స్థానిక బోసుబొమ్మ సెంటర్ SBI ATM కాంప్లెక్స్ నందు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మునుపెన్నడూ లేని విధంగా సౌకర్యాలతో దంత వైద్యశాలను డా. జి.సుమన్ MS(ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరువూరు డాక్టర్స్ యూనియన్ సెక్రటరీ), దంత వైద్యశాల డాక్టర్ ధరణి (MDS) దంత చిగుళ్ల స్పెషలిస్ట్మరియు సెక్టార్2 ఎస్ఐ ఏ. కృష్ణా రెడ్డిలు ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. జి. సుమన్ మాట్లాడుతూప్రజలకు నాణ్యమైన దంత వైద్యం, ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా అన్షి దంత వైద్యశాలను ప్రారంభించినట్లు తెలిపారు.స్థానిక ప్రజలు, వైద్యులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి హాజరై వైద్యశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డా. ధరణి (MDS)దంత చిగుళ్ల స్పెషలిస్ట్ మాట్లాడుతూ వారి హాస్పిటల్ లో ఉన్న నూతన టెక్నాలజీ గురించి వివరిస్తూ దంత సమస్యలు ఉన్నవారు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# విన్నకోట పదవికి వన్నె తేవాలి...



**మంగళగిరి జనవరి 04 ( లక్ష్యం న్యూస్)**

మంగళగిరిలోని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు కార్యాలయంలో ఆదివారం కాజ సాగునీటి సంఘం డైరెక్టర్ వల్లూరి శివయ్య ఆధ్వర్యంలో డైరెక్టర్ విన్నకోటను ఘనంగా సన్మానించారు. శివయ్య, నాయకులు డైరెక్టర్ విన్నకోటకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. విన్నకోట శ్రీనివాసరావు పార్టీలో చేరిన కొద్ది కాలంలోనే గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసి పార్టీలో మంచి గుర్తింపు పొందారన్నారు. విన్నకోట కృషిని గుర్తించి పార్టీ రాష్ట్ర డైరెక్టర్ పదవితో గౌరవించడం అభినందనీయమన్నారు. ఆయన పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేసి పార్టీకి, మంత్రి లోకేష్ కు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాదె సుధాకరరెడ్డి, నిమ్మన నాగేశ్వరరావు, కోన నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా కృష్ణా నదిలో ఇసుక తరలింపు:

## ట్రాక్టర్ సీజ్, కేసు నమోదు




**కొల్లిపర జనవరి 04 (లక్ష్యం న్యూస్)**

మండల పరిధిలో కృష్ణా నది నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఈరోజు సాయంత్రం చిలుమూరు నుండి చక్రాయపాలెంకి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్ఐ ఎన్ సి ప్రసాద్ ఆయన సిబ్బంది పట్టుకున్నారు. ఈ విధంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఏ గ్రామానికైనా ఇసుక తరలించాలంటే తప్పనిసరిగా అనుమతులు అవసరమని, అనుమతులు లేదా బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# విన్నర్స్ కోచింగ్ సెంటర్ కు గోడ గడియారాన్ని వితరణగా ఇచ్చిన కామెడీ స్టార్ ఫజల్ భాయ్.....!



**ఎన్టీఆర్ జిల్లా లక్ష్యం ప్రతినిధి.( డిసెంబర్ 4)**

తిరువూరు పట్టణ పరిధిలోని బోసు బొమ్మ సెంటర్ విన్నర్స్ కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్ కు అత్యాధునికమైన మంచి గోడ గడియారాన్ని డైరెక్టర్ జి. రాంబాబుకి వితరణగా అందజేసిన తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్... ఈ కార్యక్రమంలో సమైక్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్, హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు మర్సకట్ల దిలీప్, ఎంపీటీసీ ఎంపీటీసీ కంచపోగు గోపాలకృష్ణ పాల్గొన్నారు..

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## జ్యోతి చైతన్య సేవా సంఘం.



**చిలకలూరిపేట,జనవరి - 04 (లక్ష్యం న్యూస్):-**
పట్టణంలో గడియార స్తంభం సెంటర్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలకు పూలదండలు వేసి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు జ్యోతి చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రథమ మహిళ ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, విద్య అనేది ఒక ప్రాథమిక హక్కుగా సమాజానికి తెలిపిన మహిళా సావిత్రిబాయి పూలే అని వారు అన్నారు. 175 సంవత్సరాల క్రితం మహిళలకు విద్య చాలా అవసరం అని, మహిళల విద్య నేర్చుకోవాలని మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులు ఎంతో కృషి చేశారని వారు తెలిపారు. భారతదేశంలోనే మొదటి మహిళ పాఠశాల నిర్మించి భారతదేశంలోనే సావిత్రిబాయి పూలే కీర్తి గడించారని వారు అన్నారు.కార్యక్రమంలోఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జ్యోతి చైతన్య సేవా సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పాల భాస్కరరావు, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి మారుబోయిన శ్రీనివాసరావు, చిలకలూరిపేట జ్యోతి చైతన్య సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నిడమానూరు వెంకట్, కోమరువల్లిపాడు మాజీ సొసైటీ చైర్మన్ కొండవీటి ఆంజనేయులు, కమిటీ సభ్యులు దామర్ల మనోహర్, దాసరి శ్రీనివాసరావు,బీసీ నాయకులు ఉండవల్లి కోటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వర్లు,కొండవీటి గోపికృష్ణ, నూతలపాటి వెంకట సుబ్బారావు, పట్టణ అధ్యక్షురాలు గుంజీ పద్మావతి, సిపిఐ నాయకులు నాయుడు శివకుమార్, పోటు శ్రీ నివాసరావు,ఎంప్లాయిస్ స్టేట్ సెక్రటరీ పొన్నూరి హరినాథ్ బాబు,ఉప్పాల మునీశ్వరావు, కంచర్ల శ్రీనివాసరావు,గీత కార్మికుల సంఘం ఆర్టీసీ యూనియన్ సెక్రటరీ వరప్రసాద్,మాజి కౌన్సిలర్ నిడమానూరు హనుమంతరావు,బ్రిలియంట్ స్కూల్ అధినేత శ్రీనివాసరావు, స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు ప్రత్తిపాటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జనసేన యువ నాయకుడు మండలనేని చరణ్ తేజ



**చిలకలూరిపేట జనవరి - 04, (లక్ష్యం న్యూస్):-**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని వారి నివాసంలో జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా రంజక పాలన సాగుతోందని అన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి సమన్వయంతో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కిందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరుద్యోగులకు భరోసానిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రాత్మకం. రాబోయే రోజుల్లో రాష్ట్రం స్వర్ణాంధ్రగా మారుతుందనడంలో సందేహం లేదు అని చరణ్ తేజ తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధిలో ప్రత్తిపాటిపుల్లారావు అనుభవం నియోజకవర్గానికి ఎంతో మేలు చేస్తుందని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా పుల్లారావు ఆదర్శప్రాయులని కూటమి నేతలందరినీ కలుపుకుని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండూరు మహిళపై చుండూరు సి.ఐ. దాష్టికం బాధితురాలు ఆసుపత్రి పాలు



**తెనాలి జనవరి 4( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**
ఓ దొంగతనం కేసులో స్వయాన కట్టుకున్న భర్త,ఆమె అత్త పై మండూరు మహిళ బంక శారద ఇచ్చిన ఫిర్యాదును విచారించిన చుండూరు సిఐ ఆనంద్ ,ఫిర్యాది అత్త బంక విక్టోరియాను, దుర్భాషలాడి, దాడికి పాల్పడి ఆసుపత్రి పాలు చేశారని, బాధితురాలు విక్టోరియా ఆదివారం తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో, విలేకరులకు తన గోడు వెళ్ళబోసుకుంది. గత నెల 18వ తేదీన తనపై తన కుమారుడిపై దొంగతనం ఆపాదించి, శారద కేసు పెట్టిందని, 19వ తేదీన విచారించి, సక్రమంగా ఉండమని సిఐ చెప్పి పంపారని, బాధితురాలు విక్టోరియా తెలిపారు. ఈనెల మూడో తేదీన తన కోడలు శారద బ్రాహ్మణ కోడూరు లోని బంధువులను పిలిపించి, పోలీస్ స్టేషన్ కు రమ్మన్నారని, తాము స్టేషన్ కి వెళ్తే, సీఐ తన కుమారుడిని కొట్టడంతో పాటు తనపై దుర్భాషలాడి దాడికి పాల్పడ్డారని, తాను గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని అన్నారు. తమకు న్యాయం చేయాలని, తమకు ఎవరు అండదండలు లేరని ఆమె వేడుకున్నారు. ఈ విషయమై వివరణ కోరేందుకు చుండూరు సిఐ ఆనంద్ ను ఫోను ద్వారా వివరణ కోరగా, విక్టోరియా ఆరోపణలో వాస్తవం లేదన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ






**పెదకాకాని, జనవరి 4. లక్ష్యం న్యూస్ :**
అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 9 చెక్కులను 4,86,977/- రూపాయల మొత్తాన్ని పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదివారం పెద్దగా కానీ మండల పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. అనంతరం పల్లె పండుగ 2.0 లో భాగంగా పెదకాకాని గ్రామంలోని సగరపాలెం ఏరియాకు చెందిన కర్నాటి నాగరాజు ఇంటి దగ్గర మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన గోకులంలో షెడ్ (పశువుల షెడ్) ను ప్రారంభించినారు.కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 20వ ఉపకారవేతన ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, గ్రామ అధ్యక్షుడు కుక్కల మల్లికార్జునరావు, డాక్టర్ శివాజీ, పూర్ణచంద్రరావు, దర్శి భాస్కరరావు, వెంకటేశ్వరరావు, బోయపాటి రామ్మోహన్, పాగోలు రాము తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వీరంగం సృష్టించిన తాగుబోతులను నడిరోడ్డుపై నడిపించిన పోలీసులుపోలీస్ చర్యను అభినందిస్తున్న బందరువాసులు



**మచిలీపట్నం జనవరి 4 లక్ష్యం న్యూస్**
మచిలీపట్నంలో మద్యం మత్తులో వీరంగం సృష్టించిన తాగుబోతులను నడిరోడ్డుపై నడిపించుకొంటూ పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లిన సంఘటన సంచలనం గా మారింది మచిలీపట్నంలో ఎక్కడ చూసినా ఈ ఘటన పై చర్చించుకుంటూ పోలీసుల చర్యను అభినందించడం వినిపిస్తుంది రాత్రి సమయంలో మచిలీపట్నం గణేష్ భవన్ పై మందుబాబులు వీరంగం సృష్టించారు అంతేకాకుండా మద్యం మత్తులో ఉన్నవారు రోడ్లపై నడిచి వెళ్లే వారిపై దాడికి పాల్పడటమే కాకుండా అదే మన ప్రశ్నించిన వారిపై దాడికి దిగిన సంఘటన చోటుచేసుకుంది ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు ఈ ఘటనకు సంబంధించిన వారిని పోలీసులు అదుపులో తీసుకున్నారు ఆర్ పేట సిఐ ఏసుబాబు ఆధ్వర్యంలో వీరంగం సృష్టించిన మందుబాబులను అదుపులో తీసుకున్న పోలీసులు నిందితులను నడిరోడ్డుపై నడిపించుకుంటూ పోలీస్ స్టేషన్కు తరలించారు అంతేకాకుండా ఈ ఘటనకు సంబంధించిన వారి స్వగ్రామం లో కూడా రోడ్లపై నడిపించడం విశేషం ఈ విషయంపై మచిలీపట్నం సిఐ ఏసుబాబు విలేకరులతో మాట్లాడుతూ మద్యం మత్తులో వీరంగం సృష్టించిన వారిని రోడ్లపై నడిపించటం రౌడీ మూకలకు తాగుబోతులకు గంజాయి బ్యాచికి ఒక హెచ్చరికగా ఉంటుందని ఈ పనిష్మెంట్ ఇచ్చినట్లు తెలిపారు ఏది ఏమైనా మచిలీపట్నం పోలీసులు తీసుకున్న చర్య ఒక సంచలనం గా మారింది ఇదే తరహాలో పోలీస్ చర్య ఉంటే ఎక్కడ ఎలాంటి అల్లర్లు జరగవని ఎవరు భయపడవలసిన అవసరం ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# నిబద్ధత కలిగిన నాయకుడు అటల్ బీహారి వాజ్ పాయ్



**గుంటూరు సిటీ-జనవరి: 4(లక్ష్యం న్యూస్)**
భారతరత్న అటల్ బిహారీ వాజపేయి గారి విగ్రహావిష్కరణ అనంతరం స్థానిక ఎల్విఆర్ క్లబ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశమునకు బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు యాత్ర కన్వీనర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ విచ్చేశారు ముందుగా వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

**ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ**
స్వతంత్ర సేనాని అటల్ జీ విద్యాధికులు కవి రచయిత అజాతశత్రువు అటల్ జీ ప్రగాఢ దేశభక్తి కలిగిన మహనీయులు శ్యాంప్రసాద్ ముఖర్జీ వారసులు అటల్ బిహారీ వాజపేయి ఆసేతు హిమాచలం జాతీయ వాదాన్ని వినిపించిన సహనశీలి దేశ ప్రధాని గా విలువలతో కూడిన రాజకీయాలు దేశ ప్రజలకు పరిచయం చేసిన మహోన్నతమైన వ్యక్తి భారతరత్న అటల్ బిహారీ వాజపేయిఐక్యరాజ్యసమితి వేదికగా హిందీలో ప్రసంగం చేసి ప్రపంచానికి భారతదేశ ఆత్మగౌరవం వికసింప చేసిన వ్యక్తి గా చరిత్రలో నిలిచిపోతారు కాశ్మీర్ విషయంలో ఆర్టికల్ 370 రద్దు చేయాలని ముందుండి నడిపించారు అదేవిధంగా గోవా విముక్తిను కూడా ఉద్యమంలో గోవా విముక్తి కోసం గుంటూరు వాసులు రమణారావు గారు కూడా ప్రాణాలర్పించారుభారత్ పుణ్యభూమి నాదేశం కోసం జీవిస్తాం అవసరమైతే మరణిస్తాం కచ్ ఉద్యమం గోవధ నిషేధ చట్టం కోసం పోరాడటం చేశారుదేశంకోసం ఆటంబాంబు కావాలని ప్రోక్రాన్ అణు విస్ఫోటనాలతో శక్తిశాలి దేశంగా ప్రపంచం ముందు నిలబెట్టారుఇందిరాగాంధీ నిరంకుశత్వానికి ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ గా అత్యున్నత నిర్ణయాలు తీసుకుని దేశ కల్యాణం కోసం నిరంతరం ప్రయత్నించారు ముస్లీం జాతీయ వాది చావ్లా జీ 1980 లోనే చెప్పారు బిజెపి మాత్రమే దేశాన్ని నడిపిస్తుంది అనేటట్లు వాజ్పేయి గారి ప్రవర్తన ఉండేది జాతి సమగ్రత విలువలతో కూడిన రాజకీయాలు నడిపిన వ్యక్తిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారునేషనల్ ఫ్రంట్ వ్యవస్థలో తెలుగుదేశం తో కలిసి వాజపేయి స్నేహ హస్థానికి నిదర్శనం వ్యక్తిత్వం నిబద్ధత తో పదవులు కాదు ముఖ్యం దేశంకోసం బ్రతికారు చంద్రబాబు గారితో ప్రయాణం అద్భుత పాలన 2లక్షల గ్రామాలకు గ్రామీణ సడక్ యోజన గ్యాస్ కనెక్షన్ టెలిఫోన్ కనెక్టివిటీ విద్యకోసం సర్వశిక్షా అభియాన్ వ్యవస్థ నిర్మాణానికి ఆద్యులుగా నిలుస్తారని వారి సేవలను కొనియాడారు వాజ్పేయి గారి స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.

**తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ**
గుడ్ గవర్నెన్స్ గా వాజపేయి జన్మదినాన్ని ప్రకటించారువాజపేయి అంటే ఒక మహోన్నత శక్తి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు వాజపేయి ని గౌరవిస్తాయికార్గిల్ యుద్ధం లో ఆయన వ్యూహం అద్భుతం రాష్ట్రంలో పలు ప్రాంతాలలో వాజపేయ్ విగ్రహాలను ఏర్పాటు చేయటం చాలా సంతోషం

**పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ**
వాజపేయి జీవితం చిరస్మరణీయం వాజపేయి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అని చిన్ననాటి నుంచే దేశం పట్ల ప్రేమ అభిమానాన్ని చూపటం నేర్చుకున్నారు అని వారి ఆధ్వర్యంలోనే భారతదేశం అనేక రంగాలలో ముందు ఉండేదని అన్నారు

**వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ**
తన పాలనాకాలంలో నిరంతరం పాకిస్తాన్ కు స్నేహహస్తం అందించిన ప్రేమికుడిగానే కాదు దొంగదెబ్బ తీయాలని చూస్తే వీరోచిత సమాధానం కూడా భారత్ ఇవ్వగలదని కార్గిల్ ద్వారా తెలియజెప్పిన యోధుడని రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మకిలి లేకుండా ఒక్క శత్రువు లేకుండా గడిపిన వాజపేయి జీవితం అందరికీ ఆదర్శం పోక్రాన్ అనుపరీక్షలతో దేశం సత్తా చాటిన ధీరోదాత్తుడు కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ కు బుద్ధి చెప్పిన ధైర్యశాలి, సుపరిపాలన ఇతర నిర్ణయాలతో దేశ చరిత్రను తిరగ రాసిన ధీరుడు అని వారి సేవలను కొనియాడారుజిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తూర్పు mla మహమ్మద్ నశీర్ ప్రత్తిపాడు mla బూర్ల రామాంజనేయులు, మాదల రత్నగిరిబాబు, కృష్ణ బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు వనమా పూర్ణ చంద్రరావు, యడ్లపాటి రఘునాద బాబు, దారాసాంబయ్య, నాగోతు రమేష్ నాయుడు, వల్లూరు జయప్రకాశ్ నారాయణ, బిట్ర శివన్నారాయణ, చిడిపోతు యశ్వంత్, మకుటం శివ, రామకృష్ణ రెడ్డి, దర్శనం శ్రీనివాస్, ఈదర శ్రీనివాసరెడ్డి, భీమినేని చంద్రశేఖర్, కొత్తూరి వెంకట సుబ్బారావు, అడ్డూరి శ్రీరామ్,వెలగలేటి గంగాధర్, వైవీ సుబ్బారావు, చరక కుమార్ గౌడ్, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, గాజుల వెంకయ్య నాయుడు, తోట రామకృష్ణ, బజరంగ్ రామకృష్ణ, తోట శ్రీనివాస్, దేసు సత్యనారాయణ, తాడువాయి రామకృష్ణ నారాయణ రెడ్డి, మార్తా నరేంద్ర, రాజేష్ నాయుడు మండల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు జిల్లా పదాధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వేలూరు గ్రామంలో భార్య హత్య భర్త అరెస్ట్.



**చిలకలూరిపేట, జనవరి - 04 (లక్షం న్యూస్) :-**
మండల పరిధిలోని వేలూరు గ్రామంలో గృహహింసా నేపథ్యంలో చోటు చేసుకున్న మహిళ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి, గత 29-12-2025 వ తేదీ అర్ధరాత్రి సుమారు 1 గంట సమయంలో అల్లాడి పుష్ప (భార్య) తనఇంటిలో నిద్రిస్తుండగా, భర్త సల్మాన్ రాజు అనుమానంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకొని ఇంటిలో ఉన్న రోకలి బండతో భార్యపై తీవ్రంగా దాడి చేశాడు. ఈ దాడిలో పుష్పకు తలపై తీవ్ర గాయాలు కాగా, స్థానికులు ఆమెను చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ 30-12-2025 న పుష్పమరణించింది.ఈ సంఘటనపై బాధితురాలి తల్లి మంచాల సారమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకుచిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టి ముద్దాయిని గుర్తించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట రూరల్ సి.ఐ.బి. సుబ్బానాయుడు నేతృత్వంలో పోలీసులు నిందితుడైన అల్లాడి సల్మాన్ రాజు (S/O పోలయ్య) ను శనివారం (03-01-2026) అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# ముగిసిన "ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్" సమావేశాలు





**పెదకాకాని, జనవరి4. లక్ష్యం న్యూస్:**
వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం నందు రెండు రోజులుగా నిర్వహించబడుతున్న ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 48వ వార్షిక సమావేశాలు ఘనంగా ముగిసాయని ఏపి హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముvvా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమావేశాలకు పలు రాష్ట్రాల నుండి 300 మంది చరిత్రకారులు, పరిశోధకులు పాల్గొని పరిశోధనాపత్రాలను సమర్పించారని పేర్కొన్నారు. రెండురోజులు జరిగిన ఈ సమావేశాలలో సభ్యులు ఆరు విభాగాలుగా 164 పరిశోధనాపత్రాలను సమర్పించారనీ, అందులో ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర నందు 74 పరిశోధనాపత్రాలు, మధ్యయుగ ఆంధ్రదేశచరిత్ర నందు 26 పరిశోధనాపత్రాలు, ప్రాచీన ఆంధ్రదేశచరిత్ర నందు 34 పరిశోధనాపత్రాలు, చారిత్రాత్మక రచనాపద్ధతి నందు 04 పరిశోధనా పత్రాలు మరియు స్థానిక చరిత్రల నందు 26 పరిశోధనా పత్రాలు సమర్పించడం జరిగిందని వివరించారు. ఈ సమాసవేశాల ముగింపు కార్యక్రమంలో ఏపీ హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రొవ కేశవనారాయణ అధ్యక్షత వహించగా ఏపి ఆర్కైవ్స్ డైరెక్టర్ డావ వి.రంగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగరాజ్ మాట్లాడుతూ చరిత్ర పరిశోధకులు తమ పరిశోధనాపత్రాలను ప్రాథమిక ఆధారాలతో విషయాలను సేకరించాలని అన్నారు. చరిత్రను తెలపడంలో ఏ తప్పు జరిగినా సమాజానికి ప్రతికూలంగా మారే అవకాశం ఉందని అన్నారు. చరిత్రకారులు సేకరించిన ప్రతి విషయాన్ని, పరిశోధలను భద్రంగా భావితరాలకు అందించడం ఆర్కైవ్స్ బాధ్యత అని అన్నారు. చరిత్రకారులకు, చరిత్ర పరిశోధకులకు, ప్రజలకు మధ్య ఆర్కైవ్స్ అనుసంధానకర్తగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఏపి హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రొవ కేశవనారాయణ మాట్లడుతూ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలకు వేదిక అందించిన వివిఐటి విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హిస్టరీ ఆచార్యులు వకుళాభరణం రామకృష్ణ, వివిఐటి పబ్లికేషన్స్ డివిజన్ సంధానకర్త మోదుగుల రవికృష్ణ, ఆంధ్రభారతి శాయి, బిష్ణు మోహన్ అధికారి,అధ్యాపకులు, చరిత్రకారులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన

## శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్











**చిలకలూరిపేట జనవరి-04 (లక్ష్యం న్యూస్):-**
మన అమెరికా తెలుగు సంఘం వారి ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామంలోని శ్రీ కందిమళ్ళ శారదాంబ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జరుగుతున్న ఉచిత మెగా వైద్య శిబిరమును అమెరికాలో స్థిరపడిన మన తెలుగు బిడ్డలు పెంట్యాల శ్రీధర్ ,దొండపాటి దినేష్,జాష్టి వెంకట్ సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై ప్రారంభోత్సవం చేశారు. మెడికల్ వైద్య శిబిరం నందు ప్రముఖ వైద్యులు డాక్టర్ కందిమళ్ళ అంకమ్మ చౌదరి,డాక్టర్ కందిమళ్ళ తేజస్వి,డాక్టర్ యన్.వీరభద్రయ్య,డాక్టర్ చిగురుపాటి రామారావు, డాక్టర్ బొల్లినేని శిరీష, డాక్టర్ కొల్లా అమర్, డాక్టర్ మాదాల కృష్ణ చైతన్య, డాక్టర్ బి సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారు 800 మంది వరకూ ప్రజలు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుని వైద్య సలహాలతో పాటు ఉచిత మందులు కూడా అందుకున్నారు.శిబిరం నందు పాల్గొన్న వైద్యులకు,కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మికి ముఖ్య అతిథి మర్రి రాజశేఖర్ చేతుల మీదగా వారికి చిరు సన్మానం చేసి నిర్వాహకులు తమ కృతజ్ఞతలు తెలియజేసారూ.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సహాయం చేయడానికి తమకు అవకాశం కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమునకు సోమేపల్లి వెంకట సుబ్బయ్య సభాధ్యక్షత వహించగా కార్యక్రమంలో సోమేపల్లి వాసు,నిర్వాహకులు పెంటేల వెంకటసుబ్బయ్య, పెంటేల రఘునాథ బాబు, జంపాని వెంకటేశ్వర్లు, ఇంటూరి చిన ముక్కంటేశ్వర్లు, ధూళిపాళ్ల పెద వె వెంకటేశ్వర్లు,ఇంటూరి రవికుమార్, ఇంటూరి అశోక్,ఇంటూరి శేషగిరి, కొప్పాకు వెంకటేశ్వర్లు, కొల్లా శ్రీనివాసరావు, ధూళిపాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శివ ముక్కోటి - ఆరుద్రోత్సవం









**చిలకలూరిపేట జనవరి 4 (లక్ష్యం న్యూస్ ):-**
పట్టణంలోని చౌత్రా సెంటర్ లో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కేంద్రమైనపర్వశివ ముక్కోటి - ఆరుద్రోత్సవం సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఆగమ పండితులు ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి శరత్ పంతులు ఆధ్వర్యంలో శు క్రవారం తెల్లవారుఝామున మూడు గంటల నుండి ప్రత్యేక అభిషేకాలు మరియు అన్నాభిషేకం వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం 6 గంటల నుండి స్వామివారి శివ ముక్కోటి విశేష దర్శనం భక్తులు భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు, అన్నాభిషేకం చేసిన అన్నాన్ని పులిహోర,దధ్యోదనంగా భక్తులకు అందించారు, ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి శరత్ పంతులు మాట్లాడుతూ పరమేశ్వరుడు లింగ రూపంగా ఆవిర్భవించిన సందర్భాలు రెండని వాటిల్లో అగ్ని లింగ రూపకంగా మహాశివరాత్రి నాడు లింగోద్భవం జరిగితే స్వామి దర్శనం కోసం తపస్సు చేసిన వ్యాఘ్రపాదుడు మరియు పతంజలి కోసం ధనుర్మాసం ఆరుద్ర నక్షత్రం రోజున స్వామి భువిపైకి దిగివచ్చి ఆనందతాండవం చేసి లింగ రూపంగా అవతరించిన పుణ్యప్రదమైన మహాపర్వం అరుద్రోత్సవం అని ఈ సమయంలో సూర్యోదయానికి రెండు గంటల మందు ఆకాశంలో ఆరుద్ర దర్శనం జరుగుతుందని, మహాశివరాత్రి తో సమానమైన పర్వం ఈ ఆరుద్రోత్సవం అని అంతేకాక విష్ణుమూర్తిని దేవతలందరూ ఏ విధంగా వైకుంఠ ఏకాదశి నాడు దర్శిస్తారో అదే విధంగా ఈ రోజున శివ దర్శనం చేసుకుంటారు కనుక దీనిని శివ ముక్కోటి అని వ్యవహరిస్తారని ప్రధాన అర్చకులు వారణాసి శరత్ పంతులు భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు, అర్చకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం









**చిలకలూరిపేట, జనవరి - 04 (లక్ష్యం న్యూస్):-**
శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులుగుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 33వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్శులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని గ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మద్దిబోయిన శివ, 8 వ క్లస్టర్ ఇంచార్జీ ముల్లా కరీముల్లా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జీ ఇనగంటి జగదీష్, వడితే అంజి నాయిక్, పట్టణ పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ముస్తఫా, శిఖ నాగరాజు, 33 వార్డు పార్టీ అధ్యక్షులు ముకిరి సతీష్, ప్రధాన కార్యదర్శి కోడేపాటి రమేష్, దామర్ల చిరంజీవి, దాసరి సురేష్, బండారు హేన్స్, ముకిరి వీరేష్, బండారు నాగరాజు, రాజవరపు రమేష్,రవి, అనలదాసు తులసమ్మ, గొర్రెపాటి సుహాసినీ, పిల్లి ధనలక్ష్మి, కొణతం దేవి, బండారు మరియమ్మ, శ్రీకాంత్ గారు, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా

## నాలుగు విద్యుత్ ప్లాంట్లు

నెల్లూరు (లక్ష్యం న్యూస్):-
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యకు చెక్ పెట్టేస్తోంది! రాష్ట్రంలో కొత్తగా నాలుగు చోట్ల చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు రానున్నాయి. విశాఖ, గుంటూరు తర్వాత ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ ప్లాంట్లు కొలువుదీరనున్నాయి. దీనితో పర్యావరణానికి మేలుతో పాటు, విద్యుత్ అవసరాలు తీరనున్నాయి. ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేలా నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై డిస్కంల అధికారులు, ప్లాంట్ల నిర్వాహకులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం కొత్తగా ఏర్పాటుచేస్తున్న నాలుగు ఘన వ్యర్థాల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నుంచి వచ్చే కరెంటును డిస్కంలు కొనుగోలు చేస్తాయి. దీనివల్ల రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా పెరుగుతుంది.ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులలో ఇప్పటికే ఇలాంటి ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో కొత్త ప్లాంట్లు రానున్నాయి. ఈ ప్లాంట్లు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఈ కొత్త ప్లాంట్లు పూర్తయితే, రాష్ట్రంలో రోజుకు 7వేల టన్నుల ఘన వ్యర్థాలను విద్యుత్తుగా మార్చవచ్చు. ఇది పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం అనేది ఒక ఆధునిక పద్ధతి. దీనివల్ల చెత్తను పారవేయడం సులభం అవుతుంది. అలాగే, కరెంటు కూడా ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రక్రియలో, వ్యర్థాలను కాల్చి లేదా ఇతర పద్ధతుల ద్వారా వేడి చేసి, ఆ వేడితో టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. 'వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చవచ్చు' అన్నారు మంత్రి నారాయణఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేలా చూస్తాం.. డిస్కంలు, ప్లాంట్ల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలి' అన్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న నాలుగు కొత్త ప్లాంట్లకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల నుంచి వచ్చే 7,500 టన్నుల వ్యర్థాలలో 7,000 టన్నులు ఈ ప్లాంట్లకు వెళ్తాయన్నారు. మిగిలిన 500 టన్నుల వ్యర్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ల నిర్మాణం వచ్చే రెండేళ్లలో పూర్తవుతుందని.. మార్కెట్ వ్యర్థాల నిర్వహణకు ఏడు ప్లాంట్లు, విశాఖ, విజయవాడ, తిరుపతిలో మూడు ఈ-వేస్ట్ ప్లాంట్లు, మరో మూడుచోట్ల చికెన్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.ఈ కొత్త విద్యుత్ ప్లాంట్లు వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. దీనివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది. ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఈ ప్లాంట్లు పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరడంతో పాటు, వ్యర్థాల నిర్వహణ సమస్య కూడా పరిష్కారం అవుతుంది. ఈ-వేస్ట్ ప్లాంట్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయడానికి ఉపయోగపడతాయి. చికెన్ వేస్ట్ ప్లాంట్లు మాంసం వ్యర్థాలను ఉపయోగించుకుంటాయి. ఈ విధంగా, రాష్ట్రం వ్యర్థాల నిర్వహణలో ఒక ముందడుగు వేస్తోంది.

## సుహాస్, గోపి అచ్చర, బి నరేంద్ర రెడ్డి, త్రిశూల్ విజనరీ స్టూడియోస్

## 'హే భగవాన్!' షూటింగ్ పూర్తి- 2026 లో గ్రాండ్ గా రిలీజ్



సుహాస్ యూనిక్ స్క్రిప్టలతో అలరిస్తున్నారు. ప్రస్తుతం నూతన దర్శకుడు గోపి అచ్చర దర్శకత్వంలో 'హే భగవాన్!' సినిమా చేస్తున్నారు. ఈ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌ను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు, ఇది వారి ప్రొడక్షన్ నంబర్ 2. రైటర్ పద్మభూషణ్ ఫేం షణ్ముక ప్రశాంత్ ఈ కథను రాశారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. టీజర్ లో సస్పెన్స్, కామెడీ అదిరిపోయింది.తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. చిత్ర బృందం నూతన సంవత్సరం సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక వీడియో అందరినీ ఆకట్టుకుంది.ఈ చిత్రంలో శివాని నగరం హీరోయిన్ గా నటిస్తున్నారు. డా. నరేష్ వికె, సుదర్శన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి డీవోపీ మహి రెడ్డి పండుగల, సంగీతం వివేక్ సాగర్, ఎడిటర్ విప్లవ్ నిషాదం, ఆర్ట్ డైరెక్టర్ ఎ రామ్ కుమార్.'హే భగవాన్' 2026 లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.తారాగణం: సుహాస్, శివాని నగరం, నరేష్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ, తదితరులు

## మాస్ కా దాస్ విశ్వక్ సేన్, సాయి కిరణ్ దైదా, కలాహీ మీడియా కలయికలో

## ఆసక్తికర పొలిటికల్ డ్రామా 'లెగసీ'సంచలన టీజర్ తో 'లెగసీ' చిత్ర ప్రకటన



ఒకే తరహా సినిమాలు చేయకుండా విభిన్న పాత్రలు, భిన్నమైన కథలతో ముందుకెళ్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు మాస్ కా దాస్ విశ్వక్ సేన్. ఎక్కువ సినిమాలు చేయడం కంటే, నాణ్యమైన సినిమాలు చేయడానికి ప్రాధాన్యతను ఇస్తూ.. ఉత్తమ వినోదాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అదే ఆయనకు ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించి పెట్టింది. "మినిమమ్ క్వాలిటీ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ" హీరో అనే పేరు కూడా తెచ్చి పెట్టింది.ఇప్పుడు ఆయన, సాయి కిరణ్ దైదా దర్శకత్వం వహించిన విమర్శకుల ప్రశంసలు పొందిన 'పిండం' చిత్రాన్ని నిర్మించిన కలాహీ మీడియా పతాకంపై తెరకెక్కుతోన్న రెండవ సినిమాలో నటిస్తున్నారు. 'లెగసీ' అనే టైటిల్ తో రూపొందుతోన్న ఈ చిత్రానికి కూడా 'పిండం' సినిమాతో తన ప్రతిభను చాటుకున్న సాయి కిరణ్ దైదా రచన, దర్శకత్వం వహిస్తున్నారు. నూతన సంవత్సర సందర్భంగా, 2026 జనవరి 1న ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ, అద్భుతమైన టీజర్ ను విడుదల చేసింది చిత్ర బృందం.'లెగసీ' ఒక రాజకీయ నేపథ్యంతో సాగే కథ. అత్యంత ప్రభావవంతమైన రాజకీయ నాయకుడైన తన తండ్రి వారసత్వాన్ని అనివార్యంగా మోయవలసి వచ్చే సిద్ధార్థ్ అనే యువకుడి కథగా ఇది రూపొందుతోంది.వారసుడు లేని కుర్చీ చుట్టూ తిరిగే అవకాశవాద రాజకీయ రాబందులను తాను ఎంతగా ద్వేషిస్తాడో చెప్పే విశ్వక్ సేన్ వాయిస్ ఓవర్ తో టీజర్ ప్రారంభమవుతుంది. రాజకీయ క్రీడలు, ఉన్నత స్థానాన్ని పొందడానికి వేసే ఎత్తుగడలు, అవకాశవాద రాబందుల మోసం తనకు నచ్చకపోయినా.. వారసత్వాన్ని ఎవరో ఒకరి సమర్థ భుజాలపై మోయాల్సిన అవసరం ఉన్నందున, తాను ఆ బాధ్యతను చేపట్టాల్సి వచ్చిందని చెబుతాడు.తన దివంగత తండ్రి స్మారక చిహ్నాన్ని సందర్శించడానికి వెళ్తున్నట్లు విశ్వక్ సేన్ పాత్రను పరిచయం చేశారు. అక్కడ అతను మృతదేహంపై మూత్ర విసర్జన చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం వైవిధ్యంగా ఉంది. ఆ తర్వాత రాజకీయ నాయకుల మధ్య అతను తుపాకీ పట్టుకొని కనిపించడం, తన గదిలో కాల్పులు జరగడం వంటి దృశ్యాలు ఉత్కంఠను పెంచాయి.క్రూరంగా, రూఢిగా, దుఃఖంతో నలిగిపోయిన, మనసు విరిగిపోయిన, మొరటు వ్యక్తిగా విశ్వక్ సేన్ అద్భుతంగా మెప్పించారు. ఆయన లుక్, నటన, స్క్రీన్ ప్రెజెన్స్ ఈ పొలిటికల్ డ్రామాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. నటనా నైపుణ్యం, కళ్లలో కనిపించే తీవ్రత, నడక, బాడీ లాంగ్వేజ్‌తో పాత్రలో పూర్తిగా లీనమైపోయిన తీరు ఈ చిత్రంపై అంచనాలను, ఉత్సుకతను పెంచుతోంది.పిండం వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం తర్వాత, దర్శకుడు సాయి కిరణ్ దైదా ఒక ఉత్కంఠభరితమైన పొలిటికల్ డ్రామాకి ప్రాణం పోసేందుకు సిద్ధమయ్యారు. టీజర్ లోని విజువల్స్ ఆయన సాంకేతిక మరియు కళాత్మక నైపుణ్యాన్ని స్పష్టం చేశాయి. నిర్మాతలు యశ్వంత్ దగ్గుమాటి, సాయి కిరణ్ రెడ్డి దైదా నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి. సంజయ్ సాంబ్రాణి, వి.వి.ఎన్. ప్రసాద్ ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

గోవింద్ వసంత అందించిన నేపథ్య సంగీతం, పాత్ర యొక్క చీకటి మరియు తీవ్రమైన స్వరానికి తగ్గట్టుగా అద్భుతంగా ఉండి, టీజర్ ను మరోస్థాయికి తీసుకొని వెళ్ళింది. '96'కి స్వరకర్త కావడంతో, ఈ చిత్ర సంగీతంపై అంచనాలు భారీగా ఉన్నాయి. జిజు సన్నీ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తుండగా, ఎడిటింగ్ బాధ్యతలు శిరీష్ ప్రసాద్ నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రంలో ఏక్తా రాథోడ్ కథానాయికగా నటిస్తుండగా, రావు రమేష్, సచిన్ ఖేడేకర్, మురళీ మోహన్, కే కే మీనన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

అనౌన్స్‌మెంట్ టీజర్‌తోనే 'లెగసీ' సినిమా ప్రేక్షకులలో అసాధారణ మార్కులను సాధించింది. ఇంత అద్భుతమైన ప్రారంభంతో తెలుగు సినిమాకు ఇది నిజంగా చాలా సంతోషకరమైన నూతన సంవత్సరం కానుంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ వేగంగా జరుగుతోంది. త్వరలోనే మరిన్ని వివరాలను చిత్ర బృందం వెల్లడించనుంది.

తారాగణం:విశ్వక్ సేన్, ఏక్తా రాథోడ్, రావు రమేష్, సచిన్ ఖేడేకర్, మురళీ మోహన్, కే కే మీనన్

# సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' నుంచి

## ఆజానుబాహుడు గా ప్రభాస్ పవర్ఫుల్ రిలీజ్



రెబల్ స్టార్ ప్రభాస్, హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌లను అందించిన సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' లో తన కెరీర్‌లోనే మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు. మేకర్స్ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒక ఒక పవర్ ఫుల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇది నిమిషాల్లో వైరల్ గా మారింది. "ఇండియన్ సినిమా.... మీ అజానుబాహుడును చూడండి. నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026 . చస్పిరిట్ ఫస్ట్ లుక్" అని సందీప్ రెడ్డి వంగా ట్వీట్ చేశారు.ఒళ్లంతా గాయాలతో, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడి వున్న రా అండ్ రస్టిక్ పోస్టర్ అదిరిపోయింది. పొడవాటి జుట్టు, గడ్డం పాత్ర ఇంటన్సిటీ ని మరింత పెంచుతోంది.చేతిలో మద్యం సీసా పట్టుకుని ఉన్న ప్రభాస్ లుక్ ఇంటర్నల్ కాన్ఫ్లిక్ట్ ని తెలియజేస్తోంది. అతని పక్కన ఉన్న త్రిప్తి డిమ్రి ఒక ఎమోషనల్ మూమెంట్ లో అతని సిగరెట్‌ను వెలిగిస్తూ కనిపించడం మరింత ఆసక్తిని పెంచింది.ఈ ఫస్ట్ లుక్, ప్రభాస్ పోషిస్తున్న పాత్రను ఇంటన్సిటీ, పవర్ ని తెలియజేస్తోంది. హింస, అంతర్గత సంఘర్షణ చుట్టూ తిరిగే ఒక ఫెరోషియస్ కథను ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ ప్రారంభ దశలో ఉంది, ప్రభాస్ ఇప్పటికే తన ఎక్సయిట్మెంట్ ఎక్స్ ప్రెస్ చేయడంతో ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెరిగాయి.

# వైసీపీకి మరో తలనొప్పి

ఏలూరు, (లక్ష్యం న్యూస్):-

వైఎస్ఆర్‌సీపీకి దేవుడే దిక్కయ్యాడు. అది కూడా హిందూ దేవుళ్లే దిక్కయ్యారు. ఎందుకంటే రాజకీయాలు చేయడానికి. ఎక్కడ ఏ చిన్న అంశం జరిగినా పెద్దవివాదం చేసేందుకు వచ్చేస్తున్నారు. ఆ వివాదంతో హిందువుల్ని తమ వైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారేమో కానీ.. వారు దేవుడితో చేస్తున్న రాజకీయమే హైలెట్ అవుతోంది. ఓ క్రిస్టియన్ నేతృత్వంలో ఉన్న పార్టీ హిందువుల్ని.. హిందూ దేవుళ్లను చులకన చేయాలని చూస్తోందన్న ఆరోపణలకు కారణం అవుతోంది. కానీ వైసీపీ నేతలు మాత్రం ఈ విషయాన్ని గుర్తించలేక తమ గుడ్డెద్దు చేలో పడిన తరహా రాజకీయాలు తాము చేసుకుటూ పోతున్నారు.మనుషుల్లో రకరకాల మనస్థత్వాలు ఉన్న వారు ఉంటారు. కోపంతో..కసితో..కక్షతో తాము ఏం చేస్తున్నామో తెలియని స్థితిలో నేరాలు చేసేవారు ఉంటారు. అలాంటి వాడొకడు..ద్రాక్షామంలో శివలింగాన్ని ధ్వంసం చేశాడు. ఓ పూజారిపై కోపంతో .. ఆ శివలింగాన్నిఆ పూజారి రోజూ పూజలు చేస్తాడన్న కారణంతో ఆ శివలింగాన్ని ధ్వంసం చేశాడు. అతను కూడా శివభక్తుడే .కానీ ద్వేషంతో అతని కళ్లు మూసుకుపోయి ఘోరం చేశాడు. దానికి అతను శిక్ష అనుభవిస్తాడు. కానీ ఈ ఘటనతో రాజకీయం చేయాలనుకున్న వైసీపీ .. అంత కంటే పెద్ద తప్పిదం చేసింది. దేవుడికి జరగాల్సిన కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీన్ని రాజకీయం చేయాలనుకుంది.హిందూ దేవుళ్ల విషయంలో వైసీపీ ఎలాంటి జోక్యం చేసుకున్నా అది ఆ పార్టీకి పెను సమస్యగా మారుతుంది. ఆపార్టీ బ్యాక్ గ్రౌండ్ అలాంటిది. ఆ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో టీటీడీని ఎంత భ్రష్టుపట్టించారో మరో ఇరవై ఏళ్ల వరకూ హిందువులు మర్చిపోయారు. ఉద్ధృతంగా సాగిన మత మార్పిళ్లకు జగన్ ప్రభుత్వం ఎలా సహకరించిందో కూడా మర్చిపోరు. వైసీపీ నేతల్లో చాలా మంది హిందువులు ఉంటారు. దేవుడిపై అమితమైన భక్తిని చూపిస్తూ ఉంటారు. కానీ వారే దేవుడిని దోపిడీ చేశారు. హిందూత్వాన్ని కించపరిచారు. ఇలాంటివన్నీ ప్రజల ముందు ఉన్నాయి. వైసీపీ నేతలు ఇప్పుడు తాము హిందూత్వాన్ని కాపాడుతామని.. కూటమి ప్రభుత్వంలో ఏదో జరిగిపోతుదంని వస్తే ప్రజలు నమ్మరు. ఏమైనా చేసినా అది వైసీపీ నేతలే చేసి ఉంటారని అనుమానిస్తారు. వారి ఇమేజ్ అలాంటిది.వైసీపీ నేతలు దేవుడ్ని నమ్ముకోవాలి. ఏ దేవుడ్ని నమ్ముతారో ఆ దేవుడిక్ ప్రార్థనలు చేయాలి. పూజలు చేయాలి. కానీ రాజకీయం చేయకూడదు. వివాదాలు సృష్టించి రాజకీయం చేస్తే మొదటికే మోసం వస్తుంది. ఇప్పటికే వారు దేవుడికి చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు. కర్మప్రకారం శిక్షలు అనుభవించాల్సిందే. ఆ శిక్షలు అనుభవిస్తున్నారు కూడా. అందుకే.. ఇప్పటికైనా తెలుసుకుని వైసీపీ నేతలు.. దేవుడిపై కుట్రలు చేయడం.. సంబంధం లేని అంశాలతో హిందూత్వాన్ని కించపరిచేలా చేయడం మానుకుంటే.. దేవుడి ఆగ్రహానికి గురి కాకుండా ఉంటారన్న సలహాలు సొంత పార్టీ నుంచే వస్తున్నాయి

## నవీన్ చంద్ర, కరుణ కుమార్, ఎంటర్‌టైన్‌మెంట్స్,

## సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ' ఫిబ్రవరి 6న

## ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల



నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన సైకలాజికల్ హారర్ మూవీ హనీ. ౫ఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.ఈ చిత్రం నిజ జీవిత సంఘటనల నుంచి ప్రేరణ తో మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్ తో ఉండబోతోంది. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది.అజయ్ అరసాడ సంగీతం అందిస్తుండగా, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్, నగేష్ బన్నెల్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.హనీ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో కొనుగోలు చేసింది, ఇది మ్యాసీవ్ పోస్ట్-థియేట్రికల్ రీచ్‌ను ప్రామిస్ చేస్తోంది,

సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలవెన్స్, హారర్ అంశాల సమ్మేళనంతో రూపొందిన 'హనీ' ఫిబ్రవరి 6న ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించేందుకు సిద్ధంగా ఉంది.

తారాగణం: నవీన్ చంద్ర, దివ్య పిళ్ళై, దివి, రాజా రవీందర్, జయని, జయత్రి, తదితరులు

## సంయుక్త, యోగేష్ కెఎంసి, రజేష్ దండా, హాస్య మూవీస్,

## మాగంటి పిక్చర్స్, సంయుక్త ప్రజెంట్స్

## 'ది బ్లాక్ గోల్డ్' 2026 సమ్మర్ లో పాన్ ఇండియా రిలీజ్

అద్భుతమైన నటనతో ఆకట్టుకునే సంయుక్త తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో ఒకటిగా నిలవనున్న పాన్-ఇండియన్ యాక్షన్ డ్రామా 'ది బ్లాక్ గోల్డ్' లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. యోగేష్ కెఎంసి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మాగంటి పిక్చర్స్ భాగస్వామ్యంతో హాస్య మూవీస్ బ్యానర్‌పై రజేష్ దండా నిర్మిస్తున్నారు.పవర్ ఫుల్ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న 'ది బ్లాక్ గోల్డ్' చిత్రంలో సంయుక్త ఇంటెన్స్ పోలీస్ ఆఫీసర్ లో పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్నారు. చిత్ర బృందం నూతన సంవత్సరం సందర్భంగా ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది,ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.వరుస విజయాలు, యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌లను అందించిన నిర్మాత రజేష్ దండా, ఈ పాన్-ఇండియా యాక్షన్ విజువల్‌తో ఒక కొత్త జోన్ లో అడుగుపెడుతున్నారు. 'కె-రాంప్' విజయం తర్వాత, ఆయన నిర్మిస్తున్న భారీ స్థాయి యాక్షన్ డ్రామా 'ది బ్లాక్ గోల్డ్'. ఇప్పటికే ట్రేడ్ వర్గాలలో, సినీ ప్రేక్షకులలో బలమైన బజ్‌ను సృష్టిస్తోంది.చిత్రీకరణ దాదాపు పూర్తి కావచ్చింది, సుమారు 75% షూటింగ్ పూర్తయింది. కేవలం 15 రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. ఈ చిత్రంలో సరికొత్త కథన విధానం, అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలు, ఊహించని మలుపులతో ఉండబోతోంది. ఈ చిత్రాన్ని 2026 వేసవిలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.సంయుక్తతో పాటు, ఈ చిత్రంలో మురళీ శర్మ, రావు రమేష్, నాజర్, మనీష్ వాధ్వా, రామ్కి, రవీంద్ర విజయ్, అడుకలం నరేన్, బివిఎస్ రవి, కృష్ణ చైతన్య, చంద్రిక రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో రెండు ప్రత్యేక పాటలు ఉంటాయి. బాలీవుడ్ వర్గాల నుండి కూడా ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో, 'ది బ్లాక్ గోల్డ్' 2026లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్-ఇండియన్ చిత్రాలలో ఒకటిగా రూపుదిద్దుకుంటోంది.తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో ఏకకాలంలో విడుదల చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

తారాగణం: సంయుక్త, మురళీ శర్మ, రావు రమేష్, నాసర్, మనీష్ వాధ్వా, రాంకి, రవీంద్ర విజయ్, అడుకలం నరేన్, ꞉ఛూ రవి, కృష్ణ చైతన్య, చంద్రిక రవి

## కూటమిలో సమతూల్యం ఎలా?

విజయవాడ,(లక్ష్యం న్యూస్):-

క్యాలెండర్ మారిన ప్రతిసారి కొత్త ఏడాది మీద ఆశలు, అంచనాలు సహజంగానే పెరుగుతాయి. 2025 ముగిసి 2026 ప్రారంభమవడంతో ఈ ఏడాదిలో ఏమి జరుగుతుంది, పరిస్థితులు ఎలా ఉంటాయి అనే ఉత్కంఠ అందరిలోనూ కనిపిస్తోంది. వ్యక్తిగత జీవితాలతో పాటు రాజకీయాలు, పరిపాలన, ఇతర రంగాలపై కూడా చర్చలు ఊపందుకుంటున్నాయి. ముఖ్యంగా ప్రజలతో నేరుగా ముడిపడి ఉన్న పాలన రంగం గురించి సామాన్యులు కూడా ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారు.ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, 2025 ఏడాది కూటమి ప్రభుత్వానికి ఒక విజయవంతమైన పాలనా సంవత్సరంగా గడిచిందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటివరకు మిత్రపక్షాల మధ్య ఎలాంటి విభేదాలు బయటకు రాకుండా, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతున్నారని అంటున్నారు. కూట మిలో ఐక్యత కొనసాగడం వల్ల పరిపాలన సజావు గా నడిచిందన్న భావన కూడా బలంగా ఉంది .అయితే 2025లో కూటమి ప్రభుత్వంపై అనేక ఊహాగానాలు వినిపించాయి. ముఖ్యంగా మెగా బ్రదర్ నాగబాబు (కు కేబినెట్‌లో అవకాశం వస్తుందన్న ప్రచారం జరిగింది. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికై తొమ్మిది నెలలు గడిచినా మంత్రి పదవి దక్కకపోవడంతో, దీని వెనుక వ్యూహం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2026లో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందన్న మాట కూడా అప్పుడే మొదలైంది. 2024 జూన్ 12న కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించడంతో, 2026 జూన్ నాటికి రెండేళ్ల పాలన పూర్తవుతుంది.సాధారణంగా ప్రభుత్వాలు రెండేళ్ల తర్వాత తమ పనితీరును సమీక్షించి మంత్రివర్గంలో మార్పులు చేస్తుంటాయి. చివరి ఏడాది పూర్తిగా ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోతుందని, ఆ సమయం లో చేసిన మార్పులు ఆశించిన ఫలితాలు ఇవ్వవన్న అభిప్రాయం రాజకీయాల్లో ఉంది. అందుకే రెండేళ్ల సమయం కీలకమని భావిస్తారు. అదే లాజిక్ ప్రకారం, కూటమి ప్రభుత్వం కూడా రెండేళ్ల పాలనను బేరీజు వేసుకుని 2026లో పెద్ద ఎత్తున మార్పులు చేయవచ్చని చర్చ సాగుతోంది.ప్రస్తుతం కూటమికి 164 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మంత్రివర్గంలో ఒక ఖాళీ ఉంది. మార్పులు చేర్పులు చేస్తే మరో ఆరు లేదా ఏడు స్థానాలు అందుబాటులోకి రావచ్చని అంచనా. దీంతో కేబినెట్ బెర్త్‌ల కోసం తీవ్ర పోటీ ఉండడం ఖాయం. ప్రాంతీయ సమతుల్యత, రాజకీయ అవసరాలు, సామాజిక సమీకరణలు అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటారని అంటున్నారు.అయితే ఎప్పుడు మార్పులు జరిగినా ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు , రాయలసీమ నుంచి ఒక్కొక్కరికి పదవి గండం తప్పదన్న రాజకీయ జోస్యాలు వినిపిస్తున్నాయి. వీరితో పాటు పనితీరు ఆశించిన స్థాయిలో లేని మరికొందరికి కూడా పదవులు కోల్పోయే అవకాశం ఉందని అంటున్నారు. అదే సమయంలో విస్తరణ జరిగితే విశాఖ జిల్లా , కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా నుంచి ఒకరికి అవకాశం రావచ్చన్న అంచనాలు ఉన్నాయి.?

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO